Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక


www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 307 మేడ్చల్ మల్కాజ్‌గిరి 25 నవంబర్ 2023 శనివారం పేజీలు : 4

## ఇజ్రాయెల్‌పై మోదీకి తెగ బాధ

### ప్రధానిపై రాహుల్ విమర్శనాస్త్రాలు.. మిజోరాంలో పాదయాత్ర

ఐజ్వాల్ : ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కొన్నాళ్లుగా తీవ్ర ఉద్రిక్తతలతో రగులుతు న్న మణిపూర్ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోని ప్రధాని.. ఇప్పుడు ఎక్కడో ఉన్న ఇజ్రాయెల్‌లో జరగుతున్న పరిణామాలపై తెగ బాధపడుతున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ ఏడాది మే నుంచి మణిపూర్‌లో దారుణాలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. మిజోరాంలో రెండు రోజుల పాటు రాహుల్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మిజోరాం రాజధాని ఐజ్వాల్‌లో పాదయాత్రను చేపట్టారు. మిజోరాం పొరుగు రాష్ట్రమైన మణిపూర్ ఇప్పుడు జాతుల ప్రాతిపదికన రెండుగా విడిపోయిందన్నారు.



# తెలంగాణ ఆస్తి సింగరేణి

## దద్దమ్మ కాంగ్రెస్‌కు చేతగాక సింగరేణిని సమైక్య నేతల చేతుల్లో పెట్టారు : సీఎం కేసీఆర్

రామగుండం : దద్దమ్మ కాంగ్రెస్‌కు చేతగాక సింగరేణిని సమైక్య చేతల చేతుల్లో పెట్టారని సీఎం కేసీఆర్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సింగరేణి 134 ఏళ్ల కింద పుట్టిన మన సొంత కంపెనీ. నిజాం రాజు కాలంలో పుట్టిన కంపెనీ. మన సొంత ఆస్తి. ఈ కాంగ్రెస్ దద్దమ్మ నాయకులకు చేతగాక సమైక్య నాయకుల చేతిలో పెడితే కేంద్రం దగ్గర అప్పులు తెచ్చారు.

రూ.600కోట్ల మారటోరియం సింగరేణి మీద ఉండేది. ఆ అప్పులు కట్టుడు చేతగాక మా వల్లకాదని చేతులెత్తేసి కేంద్రానికి 49శాతం వాటా పుట్టించారు. మన సింగరేణి వందశాతం మనకే ఉంటుండే. అలా లేకుండా చేసిందే కాంగ్రెస్' అంటూ విమర్శించారు.

**ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్ :** 'తెలంగాణను ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్. గోదావరి ఒరుసుకుంటు పారే మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో మంచినీళ్ల గోస, కరెంటు గోస. చేనేత కార్మికుల చనిపోవుడు. రైతులు ఆత్మహత్యలు చేసుకునుడు. కరెంటు ఇస్తే తెల్లందాక ఇంత. పొద్దందాక ఇంత. ఆడ పాములు కరిచి చనిపోవుడు. విపరీతమైన బాధలు పడ్డాం. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఉండే. వాటిని ఊడగొట్టింది కాంగ్రెస్సే కదా? గవర్నమెంట్ కాంగ్రెస్సే. ఒప్పందాలపై సంతకాలు పెట్టి ఉన్న హక్కులను పోగొట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత దాన్ని పునరుద్ధరించుకున్నాం. అంతేకాకుండా 15వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. మీ కండ్ల ముందు జరిగిన చరిత్ర. అనేక కారణాలు ఉన్నయ్. కాంగ్రెస్ వాళ్లు ఉన్నప్పుడు ఇవ్వలేదు. మేం ఇస్తుంటే ఓరుస్త లేరు' అంటూ విమర్శించారు.

**కులం, మతం లేకుండా కలుపుకుపోతున్నాం..** 'ఎన్నో ఏండ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. అన్ని వర్గాలను, కులం మతం అనే తేడా లేకుండా కలుపుకొని ముందుకు తీసుకుని పోతుంది బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే మీరు మంచి పద్ధతుల్లో ఆలోచన చేసి ఓటేస్తే మంచి జరుగుతది. చందర్ గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉద్యమకారుడు. ఉద్యమ కాలంలో 74 రోజులు జైల్లో ఉన్నాడు.

ఆయన కూడా సింగరేణి కార్మికుడి కుమారుడు. కాబట్టి సింగరేణి గురించి బాగా అవగాహనం ఉంది. ఇక బొగ్గు, నీళ్లు ఉన్నాయి. రవాణా వసతి ఉంది. ట్రైన్ కూడా ఉంది. మాకు పరిశ్రమలు లేవు అని చందర్ చెప్పారు. రామగుండం నిర్లక్ష్యానికి గురైంది సమైక్య రాష్ట్రంలో. మనం ఇప్పుడు కుదుటపడ్డాం. ఈ ప్రాంతానికి రావాల్సిన పరిశ్రమల గురించి ఆలోచించి తీసుకువస్తాం. దాని కోసం నేను కృషి చేస్తాను' అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

# ఓ సాధారణ ప్రయాణికుడిలా మెట్రోలో కేటీఆర్.. ప్రయాణికులతో ముచ్చట

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ నిమిషం తీరిక లేకుండా వివిధ కార్యక్రమాలతో బిజీబిజీగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం మెట్రో రైల్లో ప్రయాణించారు. హెచ్ఐసీసీలో రియల్ ఎస్టేట్ ప్రతినిధుల సమావేశంలో హైదరాబాద్ భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించిన తర్వాత రహేజా మైండ్ స్పేస్ స్టేషన్ నుంచి బేగంపేట్ స్టేషన్ వరకు కేటీఆర్ మెట్రోలో ప్రయాణించారు. ఒక సాధారణ ప్రయాణికుడిగా మంత్రి కేటీఆర్ మెట్రోలో కనిపించడంతో ప్రజలు ఆయనతో మాట్లాడేందుకు ఉత్సాహం చూపించారు. కేటీఆర్ వద్ద పలువురు ప్రయాణికులు సెల్ఫీలు దిగారు. మంత్రి కేటీఆర్ తన 20 నిమిషాల ప్రయాణంలో పలువురితో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ చదువుతూ వైద్య విద్య కోసం శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినితోపాటు, ఎంబీబీఎస్ కోర్స్ చదువుతున్న మరో విద్యార్థి.. కేటీఆర్ దగ్గరికి వచ్చి మాట్లాడారు. జర్మనీలో బయోటెక్నాలజీ రంగంలో పనిచేస్తున్న మరో ప్రయాణికుడు కేటీఆర్ వద్దకు వచ్చి సెల్ఫీ తీసుకున్నారు. ఈ సందర్భంగా జర్మనీతో సమానంగా బయోటెక్నాలజీ రంగంలో హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని కేటీఆర్‌కు తెలిపి, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ ఈ రంగంలో అభివృద్ధి చెందుతున్న తీరు తనకు ఎంతో గర్వాన్ని ఇస్తుందని తెలిపారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద మెట్రోలో ఎక్కిన పలువురు విద్యార్థినులు కేటీఆర్‌తో ముచ్చటించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఈ ఐదుగురు విద్యార్థినుల బృందం హైదరాబాద్ నగరంలో మెడికల్ కోడింగ్ శిక్షణను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన మీకు ఈ మెడికల్ కోడింగ్



శిక్షణకు సంబంధించిన ఆలోచన ఏ విధంగా వచ్చిందని ఈ సందర్భంగా కేటీఆర్ వారితో సంభాషించారు. మెడికల్ కోడింగ్ పూర్తి చేసుకున్న తర్వాత ఉపాధి అవకాశాలు ఉన్న విషయాన్ని తమ స్నేహితులతో తెలుసుకొని, ప్రస్తుతం తమ శిక్షణ పూర్తి చేసుకునన్నామని తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ కూడా తక్కువ మంది దృష్టి సారించే విభిన్నమైన మెడికల్ కోడింగ్ రంగంలో పట్టుదలతో ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్న వారికి కేటీఆర్ ఆల్ ద బెస్ట్ తెలిపారు. వీరితోపాటు పలువురు మహిళలు, వృద్ధులతో కూడా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కేరళకు చెందిన ఒక టూరిస్ట్ హైదరాబాద్ నగరంలో మూడు రోజులపాటు పర్యటిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం గురించి నేను ఇంటర్నెట్‌లో తెలుసుకున్న దానికన్నా గొప్పగా ఉన్నదని, ముఖ్యంగా నూతనంగా వచ్చిన అనేక కట్టడాలు, రోడ్లను చూస్తే ఒక విదేశీ నగరంలో పర్యటిస్తున్నట్లు అనిపించిందని ఆయన ప్రశంసించారు. నేను ఎవరో తెలుసా అని ఆ టూరిస్ట్‌ని కేటీఆర్ అడిగినప్పుడు, మీరు ఎందుకు తెలవదు మాకు, ముఖ్యంగా తెలంగాణకు కిటెక్స్ పరిశ్రమ వచ్చినప్పుడు మీ గురించి విస్తృతమైన చర్చ మా రాష్ట్రంలో జరిగిందన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా పలువురు యువకులతో, యువతులతో కేటీఆర్ మాట్లాడారు. వారంతా తాము ఐటీ, వాటి అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న విషయాన్ని కేటీఆర్‌కు తెలిపారు. 30వ తేదీన ఎన్నికలు ఉన్న విషయం మీకు తెలుసా అని ప్రశ్నించిన కేటీఆర్, మీలాంటి చదువుకున్న యువకులు ముఖ్యంగా ఫస్ట్ టైం ఓటర్లు కచ్చితంగా ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని, ఒక గంట సమయాన్ని ఈ ప్రక్రియలో పాల్గొనేందుకు కేటాయిస్తే మరో ఐదు సంవత్సరాలపాటు మంచి నాయకులను ఎన్నుకోవచ్చని సూచించారు. 30వ తేదీన కచ్చితంగా ఓటు ప్రక్రియలో.. ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

రాయదుర్గం మెట్రో స్టేషన్ లో అడుగుపెట్టినప్పటి నుంచి బేగంపేట్ స్టేషన్‌లో దిగే వరకు ప్రతి ఒక్కరు కేటీఆర్‌ను ఆప్యాయంగా పలకరించి, ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు. ఆయన గురించి, ఆయన పనితీరు గురించి, ఆయన చేసిన పలు కార్యక్రమాల గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు.




## బర్రెలక్కకు భద్రత కల్పించండి.. హైకోర్టు ఆదేశం

కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీషకు భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. తనకు భద్రత కావాలంటూ బర్రెలక్క హైకోర్టును ఆశ్రయించగా.. ఈరోజు (శుక్రవారం) మధ్యాహ్నం విచారణ చేస్తామని కోర్టు తెలిపింది.

విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం ఎన్నికలు పూర్తయ్యే వరకు బర్రెలక్కకు భద్రత కల్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. బర్రెలక్క నిర్వహించే పబ్లిక్ మీటింగ్‌లకు భద్రత కల్పించాలని పేర్కొంది. ఈ సందర్భంగా ఈసీకి, పోలీసులకు కోర్టు పలు సూచనలు చేసింది. గుర్తింపు ఉన్న పార్టీలకే భద్రత ఇస్తే సరిపోదని... థ్రెట్ ఉందని అభ్యర్థించే అభ్యర్థులకు సెక్యూరిటీ కల్పించాలని సూచించింది. అభ్యర్థుల భద్రత బాధ్యత ఎన్నికల కమిషన్ దే అని స్పష్టం చేసింది. పోలీసులు కేవలం కార్లు చెక్ చేస్తాం అంటే కుదరదని పేర్కొంది.

బర్రెలక్కకు ఒక గన్‌మెన్‌తో భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశించింది. అయితే బర్రెలక్కకు 2o2 భద్రత కేటాయించాలని పిటిషనర్ కోరిన విషయం తెలిసిందే. కానీ హైకోర్టు బర్రెలక్కకు ఒక గన్‌మెన్‌తో భద్రత కల్పించాలని ఆదేశించింది.



# 'పూర్వ వైభవం' సాధ్యమేనా!?

## కాంగ్రెస్ కి ల్యాండ్ స్లైడ్ విక్టరీ వస్తుందా...?

హైదరాబాద్ : కాంగ్రెస్ ఊపు చూస్తే గెలుపు ఖాయం అని అంటున్నారు. ఇక అనేక సర్వేలు సైతం ఈసారి కాంగ్రెస్ దే అని బల్లగుద్దుతున్నాయి. రాజకీయ వాతావరణం కూడా అలాగే ఉంది. మొత్తంగా చూస్తే రెండు పర్యాయాలు ఓడిన తరువాత తెలంగాణా రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ జెండా పాతుతుంది అని అంతా నమ్ముతున్న సీన్ ఉంది. ఇక అధికార బీయారెస్ నేతలు కాంగ్రెస్ మీద అదే పనిగా చేసున్న విమర్శలు కూడా ఇదే నిజం అనిపిస్తున్నాయి అంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విజయం తథ్యం కానీ అది ఎంతటి విజయం అన్న దాని మీదనే చర్చ సాగుతోంది. ల్యాండ్ స్లైడ్ విక్టరీ కాంగ్రెస్ కి ఈసారి దక్కబోతోందా అన్నదే అందరి మదిలో మెదిలో విషయంగా ఉంది అంటున్నారు. ఇదిలా ఉంటే 2018 ఎన్నికల్లో ఆనాటి టీయారెస్ కి ల్యాండ్ స్లైడ్ విక్టరీ లభించింది. ఆ తరువాత చూస్తే 2019 ఎన్నికల్లో ఏపీలో వైసీపీలో ల్యాండ్ స్లైడ్ విక్టరీ దక్కింది. ఇక కేంద్రంలో చూసుకుంటే బీజేపీకి మోడీకి కూడా ల్యాండ్ స్లైడ్ విక్టరీ లభించింది. మరిపుడు 2023లో తెలంగాణాలో కాంగ్రెస్ కి కూడా ఆ రాజయోగం పడుతుందా అన్నదే చర్చగా ఉంది మరి. దానికి కారణం తెలంగాణాలో అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారడమే. కొద్ది నెలల క్రితం వరకూ రేసులోనూ ఊసులోనూ లేని కాంగ్రెస్ ఉన్నట్లుండి హనుమంతుడి అవతారం ఎత్తేసింది. అది అంతకంతకు పెరిగిపోతోంది. అంతే కాదు కాంగ్రెస్ గ్రాఫ్ ఇలా పెరిగిపోతుంది అని ఎవరూ ఊహించలేదు. కాంగ్రెస్ గెలుపు ఆశలు సింపుల్ మెజారిటీని దాటి మరీ అంచనాలు ఇపుడు ల్యాండ్ స్లైడ్ విక్టరీ దిశగా పరుగులు తీస్తున్నాయి. అంటే నాలుగింట మూడొంతులకు పైగా సీట్లు ఈసారి హస్తం పార్టీకి దక్కుతాయని అంతా భావిస్తున్నారు. నిజంగా ప్రచార పటాటోపాలు అధిక పబ్లిసిటీలు ఎందుకు ప్రజాభిప్రాయం కనుక కచ్చితంగా మారితే మాత్రం ఏవీ ఏమీ చేయలేవు అని అంటున్నారు. జస్ట్ మౌత్ టాక్ చాలు ఏ పార్టీకైనా అద్భుతమైన విజయాలను అందించడానికి అని అంటున్నారు. ఇపుడు కాంగ్రెస్ కి అదే జరుగుతోంది. ఈసారి కాంగ్రెస్ ని ఎన్నుకోవాలని జనాలు డిసైడ్ అయిన నేపథ్యంలో కచ్చితంగా అదే ప్రచారంగా మారిపోతోంది. అతి పెద్ద ప్రభజంగానూ మారి కాంగ్రెస్ గాలి కాస్తా సునామీగా రూపాంతరం చెందుతోంది అని అంటున్నారు. ఈ గాలి ముందు గోల ముందు మరే ప్రత్యర్థి పార్టీ నిలబడలేక కాంగ్రెస్ ని నిలువరించలేక చతికిలపడిపోవడం ఖాయం అనే అంటున్నారు. ఇక్కడ మరో మాట కూడా ఉంది. ప్రజలు ప్రజాస్వామ్యంలో ప్రభువులు. వారు కడు ధర్మాత్ములు. ఎలా అంటే వారికి అన్నీ తెలుసు. ఎపుడు ఎవరికి ఏ అవకాశం ఇవ్వాలో కూడా బాగా తెలుసు. ప్రజా తీర్పుని మించిన బ్రహ్మాస్త్రం కూడా లేదు. సగటు భారతీయ ఓటరు తెలివి కూడా అదే. దానికి ఎంత చదువుకున్నా ఎంత అభివృద్ధి చెందిన దేశం ఓటరు అయినా సరితూగడు కూడా. అందుకే న్యాయంగా తెలంగాణా కోసం కొట్లాడిన బీయారెస్ కి రెండు సార్లు అవకాశం ఇచ్చారు. అదే కేంద్రంలో నాడు అధికారంలో ఉంటూ యూపీఏకి నాయకత్వం వహించిన కాంగ్రెస్ కి ఈసారి చాన్స్ ఇవ్వాలని జనాలు ధర్మబద్ధంగాఎన నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు. ఆ ఒక్క చాన్సే హస్త రేఖలను పూర్తిగా మార్చేస్తోంది అని అంటున్నారు. అంతే కాదు కాంగ్రెస్ కి తెలంగాణా రెడ్ కార్పెట్ పరచి మరీ మీదే సింహాసనం అని తప్పక చెబుతుందన్న సూచనలు కూడా కనిపిస్తున్నాయి. ఇవన్నీ చూస్తూంటే మాత్రం అద్భుతం ఏదో ఈ నెల 30న జరగబోతోంది అని అంచనా కడుతున్న వారే ఎక్కువగా ఉన్నారు. నిశ్శబ్ద విప్లవం కాస్తా ఇపుడు అనుకూల శబ్దంగా కాంగ్రెస్ కి మారిపోతోంది అని అంటున్నారు. ప్రజలు ఎపుడూ ఒక నిర్ణయానికి రావడానికి మాత్రం కొంత ఆలోచన చేస్తారు. ఒక్కసారి కానీ మార్పు కోరుకుంటే మాత్రం తమ కళ్ల ముందు నిలువెత్తు బంగారం ఉంచినా కూడా వారు చలించరు అన్నది గత చరిత్రలో ఎన్నో ఎన్నికలు నిరూపించాయి. మరి తెలంగాణా ప్రజలు డిసైడ్ అయినట్లు అయితే మాత్రం కాంగ్రెస్ కి ల్యాండ్ స్లైడ్ విక్టరీ తథ్యం అని అంటున్నారు.

## సంపాదకీయం

## పథకాలు-గ్యారెంటీలు-సెంటిమెంట్లు వీటితోనే మార్పా?

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తలపడుతున్న ప్రధాన పార్టీలను గమనిస్తే.. ఇతమిత్థంగా ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది. ఏ పార్టీని గమనించినా.. పథకాలు-గ్యారెంటీలు-సెంటిమెంట్లతోనే ప్రజలను ఊరిస్తున్నాయి. మేం అధికారంలోకి వస్తే.. ఇదిస్తాం.. అదిస్తాం.. అంటూ ప్రజలపై హామీల వర్షం కురిపిస్తు న్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను గమనిస్తే.. వాటిని నెరవేర్చేందుకు కనీసం ఏటా 5 లక్షల కోట్ల బడ్జెట్ అవసరం అవుతుందనే అంచనాలు వస్తున్నాయి. అంతేకాదు.. నిరంతరం ఆయా ఉచిత పథకాలను అమలు చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులే సింహ భాగం వాటికి ఇవ్వాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వాస్తవ పరిస్థితిని గమనిస్తే.. రాష్ట్ర పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ఇప్పటి వరకు 2 లక్షల కోట్ల రూపాయలకు మించలేదు. ఇక, జీడీపీ రాష్ట్రంలో 14 లక్షల కోట్లుగా ఉంది. అయితే.. ఇది వివిధ వర్గాలకు చెందిన ఆదాయం. దీని నుంచి బడ్జెట్ లోకి తీసుకునే వెసులు బాటు ఉండదు. కేవలం పన్నుల ద్వారానే ప్రభుత్వాలకు ఆదాయం వస్తుంది. జీడీపీ గ్రోత్ విషయంలోనూ రాష్ట్రం దేశంలో 9వ స్థానంలో ఉంది. తెలంగాణ కన్నా చిన్నరాష్ట్రమైన మిజోరాం జీడీపీ ఎక్కువగా ఉండడంతోపాటు 7వ స్థానంలో ఉండడం గమనార్హం. ఇప్పటి వరకు ఉన్న అంచనాల మేరకు జీడీపీ గ్రోత్ 11.2 శాతం ఉంది. ఇక, ఇప్పుడు పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే.. జీడీపీ పెరగాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా గ్రోత్‌లో మార్పు రావాల్సి ఉంది. ఇది సాధ్యం కావాలంటే.. నిరుద్యోగం తగ్గడంతోపాటు.. ఆదాయ వనరులు పెరగాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా వచ్చే ప్రభుత్వాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ, ఈ విషయాన్ని ఏ ఒక్క పార్టీ కూడా ప్రస్తావిం చకపోవడం.. కనీసం.. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామనే మాట కూడా చెప్పక పోవడం గమనార్హం. కేవలం ఉచిత పథకాలు.. నగదు పంపిణీ.. ఉచిత సేవలకు మాత్రమే ఎన్నికల్లో పరిమితం కావడం గమనా ర్హం. ఇదే సమయంలో ఇటీవల ముగిసిన మిజోరాం ఎన్నికల్లో అక్కడి అధికార పార్టీ ఎంఎన్‌పీ.. జీడీపీని కేంద్రంగా చేసుకుని ప్రజల్లోకి వెళ్లింది. ఉపాధి అవకాశాలు, విద్యా పెంపు, నిరుద్యోగం అంశాలను ప్రధానంగా చేసుకుని ఎన్నికల ప్రచారం చేయడం గమనార్హం. అంతేకాదు.. ఎన్నికల సమయంలో ఉచితాలకు ప్రాధాన్యమే లేకుండా పోయింది. ఇక, నగదు పంపిణీలోనూ మిజోరాం చాలా చాలా వెనుకబడి ఉండడం గమనార్హం. మొత్తంగా చూస్తే.. చిన్న రాష్ట్రమే అయినా.. చాలా పెద్దచూపుతో వెళ్తున్న తీరు .. తెలంగాణ నాయకులకు పట్టకపోవడం గమనార్హం.

# అవస్థల పయనం.. మరమ్మతులు గగనం



వరంగల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీదుగా వెళ్లే జాతీయ రహదారి(353సి) అస్తవ్యస్తంగా మారింది.. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం.. అసంపూర్తిగా పనులను చేపట్టడం, అటవీ అనుమతులు సాధించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నా నిర్మాణ పనులు అసంపూర్తిగా, నాణ్యత లేకుండా చేపడుతున్నారు. దీంతో కొన్ని రోజులకే రహదారి మొత్తం దెబ్బతిని గుంతలమయంగా మారుతోంది. ఈ రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగిస్తుంటాయి. అందులో ముఖ్యంగా కాళేశ్వరం నుంచి ఇసుక లారీలు, భూపాలపల్లి నుంచి బొగ్గు లారీలు, కేటీపీపీ నుంచి బూడిద లారీలు అధిక లోడుతో ప్రతిరోజు కొన్ని వందల సంఖ్యలో వెళ్తాయి. దీంతె రోడ్డంతా గుంతలమయంగా మారింది. కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి వెళ్లేదారి ఇదే కావడంతో హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి వాహదారులు ఈ రహదారి మీదుగానే ప్రయాణించాలి. ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.

పట్టించుకోని అధికారులు

జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేసేవారే కరవయ్యారు. నిత్యం ప్రమాదాలు జరిగి ప్రజలు మరణిస్తున్నా చూసీచూడనట్లు సంబంధింత అధికారులు వ్యవహరిస్తున్నారు. దీంతో కొన్నిచోట్ల గ్రామస్థులు, యవకులు శ్రమదానంతో గుంతలను మట్టితో పూడ్చే ప్రయత్నం చేసిన సందర్భాలు ఉన్నాయి. జాతీయ రహదారిపై ఇన్ని గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నా ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగు ముంచెత్తుతోంది..ఈ చిత్రంలో కనిపిస్తున్నది రేగొండ మండల కేంద్రంలో జాతీయ రహదారికి సంబంధించి నిర్మించిన మురుగుకాల్వ.. నిర్మాణం మధ్యలోనే నిలిపివేయడంతో వర్షం కురిసిన ప్రతిసారీ వరద రోడ్డుపైకి పారుతోంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు ఇళ్లలోకి వస్తుండటంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అటవీ అడ్డంకులు

ఇక్కడ కనిపిస్తున్నది మహదేవ్‌పూర్ నుంచి కాళేశ్వరం వెళ్లే రహదారి. 15 కి.మీ మేర అటవీ ప్రాంతం కావడంతో అటవీ అనుమతులు రావడం లేదు. రహదారి విస్తరణలో ఎన్ని చెట్లు పోతాయో లెక్కించి గుర్తులు పెట్టారు. అలాగే 2 కి.మీ మేర రహదారి నిర్మాణానికి కాళేశ్వరం గ్రామస్థులు భూములు కోల్పోవాల్సి రావడంతో తమ భూములు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు.

నత్తనడక.. నాసిరకం

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్‌లో పనులు నత్తనడకన సాగుతున్నాయి. నాసిరకంగా చేపడుతుండటంతో మురుగు కాల్వలపై ఏర్పాటు చేసిన సిమెంటు దిమ్మెలు పగిపోతున్నాయి. ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవడం లేదు. పనులు చేపడుతున్న ప్రదేశంలో నీరు చల్లకపోవడంతో దుమ్ముతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కుంగిన దారి..

కాటారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు కుంగిపోయి ఒక వైపు ఎత్తుగా మారింది. దీంతో చిన్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయరహదారి పక్కన నిర్మించిన మురుగు కాల్వలు అసంపూర్తిగా ఉండటంతో వర్షపు నీరు రోడ్డుపైకి వస్తోంది.

గుత్తేదారుదే నిర్వహణ బాధ్యత..- విద్యాసాగర్, ఈఈ, వరంగల్

జాతీయ రహదారి మరమ్మతు పనులు చేపడుతున్నాం. గుత్తేదారు నాలుగేళ్లపాటు మరమ్మతు పనులు చూసుకోవాల్సిందే. భూపాలపల్లి నుంచి చెల్పూర్ వరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం. మహదేవ్‌పూర్ నుంచి కాళేశ్వరం రహదారి పనులకు సంబంధించి టెండర్ పూర్తయి గుత్తేదారు సిద్ధంగా ఉన్నారు. అటవీ అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం.

## రిజర్వ్‌లో ఉన్న బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ల, వి వి పాట్ లు, సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి....

### మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్.





జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజిగిరి : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వ్ లో ఉన్న బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ కట్టు దిట్టంగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపినారు .శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వ్ బ్యాలట్ యూనిట్లు,47 కంట్రోల్ యూనిట్లు,155, వి వి పాట్ లు,20, సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్,మాట్లాడుతూ, వాస్తవానికి ఇప్పటికే అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు పూర్తయ్యింది. అయితే పోలింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తినా కూడా ఓటింగ్ కు అంతరాయం ఏర్పడకూడదనే ఉద్దేశ్యంతో అదనపు బ్యాలట్ యూనిట్ కంట్రోల్ యూనిట్లను కేటాయించడం జరుగుతోందని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా రిజర్వ్ లో వున్నా బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ల, వి వి పాట్ లు, ర్యాండమైజేషన్ ప్రక్రియ గుర్తిపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు, 15, కంట్రోల్ యూనిట్లు,30, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు,10, కంట్రోల్ యూనిట్లు, 30, వి వి పాట్ లు, 10, కూకట్ పల్లి, అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు,10, కంట్రోల్ యూనిట్లు, 30, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు,02 కంట్రోల్ యూనిట్లు 35, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గానికి బ్యాలట్ యూనిట్లు,10, కంట్రోల్ యూనిట్లు 30, వి వి పాట్ లు, 10, ర్యాండమైజేషన్ ప్రక్రియతో కేటాయించామని అన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఏ ఈవిఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్ లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్ వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఈవీఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని తెలిపారు.

## స్వచ్ఛ పథం.. ఆదాయ మార్గం

పెద్దపల్లి: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యర్థాలతో ఆదాయ సముపార్జనపై పురపాలికలు దృష్టి సారిస్తున్నాయి. అయితే వ్యర్థాల నిర్వహణ సమస్యగా మారుతుండటంతో ఆ ప్రయత్నాలు అర్థంతరంగా నిలిచిపోతున్నాయి. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా మొదలయ్యే ఈ ప్రక్రియలో తడి చెత్త నుంచి కంపోస్టు ఎరువుల తయారీ కోసం గుంతలు నిర్మిస్తున్నారు. పొడి చెత్త సేకరణలోనూ విభజన ప్రక్రియ జరుగుతుంది. పొడి చెత్త నుంచి ప్లాస్టిక్ కవర్లు వేరు చేయడం.. గాజు, ఇనుప ముక్కలు, పేపర్, అట్టముక్కలు తదితర వ్యర్థాలను వేర్వేరుగా విభజించి, ఆదాయం సముపార్జించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో పెద్దపల్లిలో స్వచ్ఛతతో పాటు చెత్త సేకరణలో ప్రజల సహకారం కోరుతూ పురపాలిక ఛైర్‌పర్సన్, అధికారులు అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేశారు.

ప్లాస్టిక్ కవర్ల విక్రయంపురపాలిక సేకరించిన తడి చెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేసేందుకు డంపు యార్డులో ప్రత్యేక గుంతలు నిర్మించారు. తడి చెత్తను వీటిలో వేసి పూర్తిగా కుళ్లిన తర్వాత సేంద్రియ ఎరువులుగా వినియోగానికి వీలుగా తయారు చేస్తున్నారు.



## ఓటరు ఓసారి ఆలోచించు

### ఢిల్లీ, కర్ణాటక పెద్దలు చెబితే మనం వినే ప్రభుత్వం రావాలా, లేదా మనం చెబితే ఢిల్లీ పెద్దలు వినే ప్రభుత్వం రావాలా...


తెలంగాణ ఇచ్చింది అని చెప్పే మాటల్లో ఎంత వాస్తవం ఉందో ఒసారి ఆలోచిద్దాం. 2004లో తెలంగాణ ఇస్తామని, ఓ ప్రాంతీయ పార్టీతో పొత్తు పెట్టుకుని గెలిచాక ఇచ్చిన మాట వారి అలవాటు ప్రకారం గాలికొదిలారు. దీంతో సదరు ప్రాంతీయ పార్టీకి చెందిన పెద్దాయన అడిగి, అడిగి, విసిగి వేసారి చివరకు రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టి నిరాహార దీక్షకు పూను కోవడంతో, యావత్ తెలంగాణ జాగృతిమై ముఖ్యంగా విద్యార్థులు తమ రాష్ట్ర సాధన కొరకు వారి ప్రాణాబలిదానాలు చేసుకుంటుండడం, మరోపక్క ప్రభుత్వ ఉద్యోగులు, అడ్వకేట్ సోదరులతో మొదలుకొని అందరూ రాష్ట్ర సాధనకు పోరు బాట పడితే... మరో అవకాశం లేక ప్రకటించారు. దీనిని ఇచ్చారందామా లేక తెచ్చుకున్నము అందమ ఓసారి ఆలోచించండి. ఓ వాస్తవం 2004 నుండి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని పాలించిన ప్రభుత్వం మొత్తం పదేళ్లలో 24 వేల ఉద్యోగాలు ఇవ్వగా, అందులో 42 శాతం వాటా తెలంగాణ గనుక 14 వేల ఉద్యోగాలు ఇచ్చింది అనుకుందాం, అదే గత పదివేలు పాలించిన ప్రభుత్వం అక్షరాల ఒక లక్ష అరవై వేల (1,60,000) ఉద్యోగాలు ఇచ్చింది. భారత దేశంలోనే మరె రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఇంత పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవు. అంతేకాకుండా అదనంగా ఇంకా 70000 ఉద్యోగాలు ప్రక్రియలో ఉన్నాయ్ అంటుంది. సరే దాన్ని వదిలేద్దాం. పదేళ్ల పాలనలో 14 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారా లేక పదేళ్లల పాలనలో 1,60,000 ( ఒక లక్ష అరవై వేలు) ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారా అన్నది ఎంతో విజ్ఞత కలిగిన హైదరాబాద్, రాష్ట్ర యువత ఓసారి ఆలోచించాలి మాటలే కాని, చేతలు కావని తెలిసిందంటూ సొంత నియోజకవర్గ ప్రజలే ఓటమి పాలు చేస్తూ తంతే.. పట్టణంలో మళ్లీ కల్లబొల్లి మాటలతో వెంట్రుకవాసులో గెలిచిన వ్యక్తి కనీసం ఒక్కసారి కూడా మంత్రి పదవి అధిరోహించని వ్యక్తి తానే ముఖ్యమంత్రి గా రాష్ట్రాన్ని పరిపాలిస్తానంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ గాలి వచ్చిందంటూ, గాలి గాండ్లు చెప్పే గాలి మాటలు నమ్మి ఢిల్లీ, కర్ణాటక పెద్దలకు మళ్లీ బానిసలమవుదామా... ఇక మనకు రావలసిన సరైన కృష్ణ నీళ్లు, ఐటీ కంపెనీలు కర్ణాటకకు మరలిపోకుండా ఉంటాయంటారా? ఎందుకంటే స్వాతంత్రం వచ్చినప్పటి నుండి భారతదేశంలో ఐటీ ఉద్యోగాలు పొందటంలో బెంగళూరు మొదటి స్థానంలో కొనసాగుతుంది. అయితే గత రెండు సంవత్సరాలుగా ఐటీ ఉద్యోగుల నియమాకాల్లో బెంగళూరు కన్నా మన హైదరాబాద్ భారతదేశంలోనే మొదటి స్థానంలో కొనసాగుతుంది ప్రస్తుత ప్రభుత్వ కృషివల్లే అన్న వాస్తవం చెప్పక తప్పదేమో...ప్రధానమంత్రిని ఎన్నుకునే ఎన్నికల్లో ఎవరికైనా ఓటు వేయొచ్చేమో కానీ, స్థానిక ముఖ్యమంత్రి ఎన్నికల్లో మాత్రం చెన్నైలోల మన స్థానిక ప్రభుత్వం ఉండాలి మనం అభివృద్ధి చెందాలంటే....కోస మెరుపు ఏమిటంటే పదేళ్లపాటు సుస్థిరంగా పాలించిన ప్రభుత్వాన్ని వదిలి ముఖ్యమంత్రి పదవి కొరకు వాళ్ళలో వాళ్లకే కుమ్ములాటలు దానికి మళ్లీ ఢిల్లీ కర్ణాటక పెద్దల జోక్యం తప్పనిసరి, అంతేకాకుండా మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి కాదు ఉపముఖ్యమంత్రి కాదు కనీసం ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి కాదు కదా చివరకు ఓ మంత్రిగా ఏదో ఒక శాఖల ఐదేళ్లు కాదు కదా కనీసం సంవత్సరం కూడా అనుభవం లేని వ్యక్తి ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తానని ప్రజల్ని నమ్మిస్తున్నాడు, పైపెచ్చు మాటలు కోటలు దుంకుతాయి కాళ్లు తంగళ్లు దుంకయన్న అన్న వాస్తవాన్ని మర్చిపోదామా ఒసారి ఆలోచించండి.

## ఇంటర్ ప్రవేశాలకు గడువు పెంపు

ఇబ్రహీంపట్నం : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించి.. వారిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను ప్రారంభించింది. ఆయా పాఠశాలల్లో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన జరుగుతుంది. ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. ప్రవేశాలకు మొదట నిర్ణయించిన గడువు ఈ నెల 25తో ముగియగా ఈ నెల 31 వరకు గడువు పెంచారు.

ఉచిత వసతి, భోజనం

ఆదర్శ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థుల్లో బాలికలకు మాత్రమే ఉచిత వసతి, భోజన సౌకర్యాన్ని కల్పిస్తారు. దూరం నుంచి వచ్చే వారికి, రవాణా సౌకర్యం లేని వారికి మొదట ప్రాధాన్యం ఇస్తారు. వసతి గృహంలో ఉదయం అల్పాహారంతో పాటు, రెండు పూటల భోజనం, సాయంత్రం స్నాక్స్‌ను అందిస్తారు. రోజు విడిచి రోజు కోడి గుడ్డుతో పాటు వారానికి రెండు సార్లు చికెన్, నెలలో రెండు సార్లు మటన్ అందిస్తారు.




జిల్లాలో 13 పాఠశాలలు

జిల్లాలో 13 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. పదో తరగతి వార్షిక ఫలితాల్లో ఉత్తీర్ణులై ఆసక్తి గలవారు సంబంధిత ధ్రువపత్రాలతో మీసేవా కేంద్రాలు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు ఉంటాయి. ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున ప్రవేశాలను కేటాయిస్తారు. పది ఫలితాల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు. ఓసీలకు 36 శాతం, బీసీలకు 29 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం, ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. ఇందులో బాలికలకు 33 శాతం, దివ్యాంగులకు 03 శాతం ప్రత్యేకంగా ఉంటుంది. వీటి ప్రకారంగా ప్రవేశాలను కల్పిస్తారు.

సద్వినియోగం చేసుకోండి-నవీన్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్, ఇబ్రహీంపట్నంఆదర్శ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు చివరి గడువును ప్రభుత్వం ఈ నెల 31వరకు పొడిగించింది. ఆదర్శ పాఠశాలల్లో ఉచిత విద్య, దుస్తుల, వసతితో పాటు భోజన సదుపాయాన్ని కల్పిస్తు న్నాం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# బ్యాంకు రుణంగా గుత్తేదారులకు చెల్లింపులు

హైదరాబాద్: గుత్తేదారులకు బిల్లులు చెల్లించడం కోసం జీహెచ్‌ఎంసీ సరికొత్త ట్రెడ్స్ (ట్రేడ్ రిసీవబుల్స్ ఎలక్ట్రానిక్ డిస్కౌంటింగ్ సిస్టమ్) విధానాన్ని తెరపైకి తీసుకొచ్చింది. బ్యాంకు రుణం రూపంలో బిల్లులు చెల్లించేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగా ఓ ప్రైవేటు ఏజెన్సీ గుత్తేదారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. బల్దియా తీసుకొచ్చిన ఈ విధానాన్ని అధికారిక గుత్తేదారుల సంఘం ఆహ్వానించగా, మిగిలిన గుత్తేదారులు అంగీకరించలేదు. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామంటూ నిరసన వ్యక్తం చేశారు.

డబ్బు అత్యవసరం అనుకున్న గుత్తేదారులు ట్రెడ్స్ విధానం ద్వారా బిల్లుల కోసం బ్యాంకులను ఆశ్రయించవచ్చు. ఇదంతా ఒక ఏజెన్సీ ద్వారా ఆన్‌లైన్ బిడ్డింగ్ మాదిరిగా జరుగుతుంది. అందులో బ్యాంకులు పాల్గొంటాయి. తక్కువ వడ్డీతో బిల్లు ఇస్తామన్న బ్యాంకును గుత్తేదారు ఎంచుకోవచ్చు. వడ్డీ విలువ.. ఏడాదికి 60 పైసల నుంచి రూ.1 వరకు ఉంటుందని అంచనా. గుత్తేదారుకు చెల్లించిన నగదును జీహెచ్‌ఎంసీ 180 రోజుల్లో వడ్డీ లేకుండా, బ్యాంకుకు తిరిగి ఇవ్వాలన్నది నిబంధన.

బిల్లులు ఆడిట్ సెక్షన్‌కు వచ్చిన రోజు నుంచి ఆరు నెలలకు పైగా చెల్లింపునకు నోచుకోకపోతేనే గుత్తేదారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకునే వీలుంటుంది.


# బ్యాంకు రుణంగా గుత్తేదారులకు చెల్లింపులు

హైదరాబాద్: గుత్తేదారులకు బిల్లులు చెల్లించడం కోసం జీహెచ్‌ఎంసీ సరికొత్త ట్రెడ్స్ (ట్రేడ్ రిసీవబుల్స్ ఎలక్ట్రానిక్ డిస్కౌంటింగ్ సిస్టమ్) విధానాన్ని తెరపైకి తీసుకొచ్చింది. బ్యాంకు రుణం రూపంలో బిల్లులు చెల్లించేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగా ఓ ప్రైవేటు ఏజెన్సీ గుత్తేదారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. బల్దియా తీసుకొచ్చిన ఈ విధానాన్ని అధికారిక గుత్తేదారుల సంఘం ఆహ్వానించగా, మిగిలిన గుత్తేదారులు అంగీకరించలేదు. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామంటూ నిరసన వ్యక్తం చేశారు.

డబ్బు అత్యవసరం అనుకున్న గుత్తేదారులు ట్రెడ్స్ విధానం ద్వారా బిల్లుల కోసం బ్యాంకులను ఆశ్రయించవచ్చు. ఇదంతా ఒక ఏజెన్సీ ద్వారా ఆన్‌లైన్ బిడ్డింగ్ మాదిరిగా జరుగుతుంది. అందులో బ్యాంకులు పాల్గొంటాయి. తక్కువ వడ్డీతో బిల్లు ఇస్తామన్న బ్యాంకును గుత్తేదారు






ఎంచుకోవచ్చు. వడ్డీ విలువ.. ఏడాదికి 60 పైసల నుంచి రూ.1 వరకు ఉంటుందని అంచనా. గుత్తేదారుకు చెల్లించిన నగదును జీహెచ్‌ఎంసీ 180 రోజుల్లో వడ్డీ లేకుండా, బ్యాంకుకు తిరిగి ఇవ్వాలన్నది నిబంధన.

బిల్లులు ఆడిట్ సెక్షన్‌కు వచ్చిన రోజు నుంచి ఆరు నెలలకు పైగా చెల్లింపునకు నోచుకోకపోతేనే గుత్తేదారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకునే వీలుంటుంది.


# శిక్షణ కేంద్రంలోనే ఓటు హక్కు వినియోగం

మిర్యాలగూడ : ఎన్నికల విధుల్లోని పీవో (ప్రిసైడింగ్ అధికారి), ఏపీవో (సహాయక ప్రిసైడింగ్ అధికారి), ఓపీవో (ఇతర పోలింగ్ అధికారి)లు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే విషయంలో ఎన్నికల సంఘం (ఈసీ) మరో మార్పు చేసింది. ఎన్నికల విధుల నిర్వహణపై ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. శిక్షణ పొందే వారిలో ఎక్కువగా ఉద్యోగ, ఉపాధ్యాయులే ఉన్నారు. వీరందరికీ పోస్టల్ బ్యాలెట్ ఓటు శిక్షణ కేంద్రంలోనే ఉపయోగించుకునేలా ఈసారి ఈసీ మరింత వెసులుబాటు కల్పించింది. నుంచే సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని నియోజకవర్గాల్లోని శిక్షణ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఉమ్మడి జిల్లాలో శిక్షణ తేదీలు ఇవీ...

ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ ఇస్తున్నారు. నల్గొండ జిల్లాలో ఈ నెల 21, 22 తేదీల్లో పీవో, ఏపీవోలకు, 25న ఓపీవోలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. సూర్యాపేట జిల్లాలో పీవో, ఏపీవోలకు 22, 23 తేదీల్లో, ఓపీవోలకు 24న, యాదాద్రి జిల్లాలో ఓపీవోలకు ఈనెల 23న, పీవో, ఏపీవోలకు 24, 25 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.

ప్రలోభాలకు తెర...

గతంలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేసిన రోజునుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలయ్యే రోజు వరకు ఉద్యోగ వర్గాల వారు ఓటు హక్కును వినియోగించుకునేవారు. ఆ విధంగా ఓటు వేసేందుకు కొంతమంది ఓటర్లు ఒత్తిళ్లు, ప్రలోభాలకు గురయ్యారనే ఆరోపణలుండేవి. పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగంలో మార్పులు చేసిన ఎన్నికల సంఘం ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు శిక్షణ శిబిరాలను ఒక వైపు నిర్వహిస్తూనే రెండోవైపు ఓటుహక్కు ఉపయోగించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతం నిర్వహిస్తున్న రెండో విడత శిక్షణ పొందుతున్న రోజే అదే శిక్షణ కేంద్రంలోనే ఈ అవకాశం కల్పిస్తున్నారు. ఈ నెల 21 నుంచి శిక్షణకు వెళ్లే వారు పోలింగ్ కేంద్రం నంబరు, తాజా ఓటర్ల జాబితా, ఆధారం కోసం ఏదైన ఫొటో ఉన్న గుర్తిం పు కార్డును తీసుకెళ్లాలి. ఎపిక్ కార్డునూ తీసుకుని కేంద్రానికి రావాలని సూచించారు.

ఉమ్మడి జిల్లాలో 14,132 మంది సిబ్బందిఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో మొత్తం 14,132 మంది సిబ్బంది ఎన్నికల విధులు నిర్వర్తించనున్నారు. వీరిలో పీవోలు 3,533 మంది, ఏపీవోలు 3,533 మంది కాగా, ఓపీవోలు 7,066 మంది ఉన్నారు. వీరందరూ తమకు ఇస్తున్న రెండో విడత శిక్షణ సమావేశాల్లోనే అదే కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు.

# మహిళా ఓటర్లు..మహారాణులు



హైదరాబాద్ : పోలింగ్‌కు ఎంతో దూరం లేదు. ఈ నేపథ్యంలో అన్ని ప్రధాన పార్టీలు ప్రచారాన్ని రక్తి కట్టిస్తున్నాయి. ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రచారంలో సైతం వారికే ప్రాధాన్యం ఇస్తున్నాయి. పాదయాత్రలో ఎక్కువ మంది మహిళలే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఇంటింటికీ తిరుగుతూ తమకే ఓటు వేయాలని తోటి మహిళలను ఒప్పించేలా అభ్యర్థులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గ్రేటర్‌లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి పరిధిలో దాదాపు 1.12 కోట్ల ఓటర్లు ఉండగా..ఇందులో 52 లక్షలు పైనే(దాదాపు సగం) మహిళలు. ఇప్పటికే భారాస, భాజపా, కాంగ్రెస్ మహిళల కోసం వివిధ హామీలు గుప్పించాయి. తాము అధికారంలోకి వస్తే...తప్పనిసరిగా అమలు చేస్తామని ప్రచార సభల్లో ఆయా పార్టీల ముఖ్య నేతలు ప్రకటిస్తున్నారు.

మహిళలు వెంట నడిస్తేనే..

గ్రేటర్ ఓటర్లలో సగమున్న మహిళా ఓటర్లు గంపగుత్తగా మొగ్గు చూపితే.. తమ విజయం నల్లేరుపై నడకే అని పార్టీల అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రచారంలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యమివ్వడమే కాకుండా.. అభ్యర్థుల కుటుంబంలోని మహిళలు కూడా రంగంలోకి దిగుతున్నారు. ప్రచారంలో ఓట్లు అడగడమే కాకుండా.. స్థానికంగా మహిళలు ఉమ్మడిగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇస్తున్నారు. ఆఖరి క్షణంలో వీలైతే పైరవీల ద్వారానే ఎక్కువ శాతం మందిని పోలింగ్ బూత్‌లకు రప్పించేలా లోపాయికారీగా ఇప్పటి నుంచి ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రతి బూత్ పరిధిలో కమిటీలు దీనిపై దృష్టి సారించాయి. ప్రతి ఇంట్లో రెండు, మూడు మహిళా ఓటర్లు ఉన్నాయి. ఇందులో ఇక్కరు ఒక పార్టీ వైపు మొగ్గు చూపినా.. మిగతా వారు కూడా వెనుకే నడిచే వస్తారని అభ్యర్థులు భావిస్తున్నారు. దీంతో అనేక రకాలుగా మహిళ ఓటర్లను గాలం వేసేందుకు దృష్టి సారించాయి.

# గుబురుగా మొక్కలు.. బరువుగా కాయలు



ఖమ్మం : ప్రపంచంలో పత్తి పండించే దేశాల్లో భారత్ విస్తీర్ణం, ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉన్నా ఉత్పాదకత తక్కువగా ఉంది. సాగు చేసే రకాలు, పాటించే యాజమాన్య పద్ధతులు, విత్తే దూరం, ఎకరాకు తక్కువ మొక్కల సాంద్రత, ఎక్కువ పంటకాలం, చీడపీడలు, కూలీలతో ఏరడం వంటివి దీనికి ప్రధాన కారణాలు. ఈ ఏడాది ఖమ్మం జిల్లాలో 1.95 లక్షల ఎకరాల్లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2.05 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారు.

అధిక సాంద్రత సాగు అంటే...

సాధారణ పత్తి సాగుకు భిన్నంగా మొక్కల మధ్య, వరుసల మధ్య దూరం తగ్గించి ఎక్కువ మొక్కలు వచ్చేలా నాటుతారు. సాధారణ సాగు విధానంలో మొక్కలు గుబురుగా ఉండటం, పంటకాలం పెరగటం, గులాబి రంగు పురుగు ఉద్ధృతి వల్ల యాజమాన్యానికి ఖర్చు ఎక్కువవుతుంది. అధిక సాంద్రత పత్తికి వర్షాధార తేలిక నేలలు, భూసారం తక్కువగా ఉండే చెల్క నేలలు అనుకూలం. ఇలాంటి నేలల్లో మొక్కలు ఎత్తు పెరగవు. దీంతో వీటి సంఖ్యను పెంచి దిగుబడి ఎక్కువ సాధించే అవకాశం ఉంటుంది. అధిక సాంద్రత సాగులో మొక్కకు 10–15 కాయలు వచ్చి, బరువు 4–5 గ్రాములు ఉండి, మొక్కల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ఎకరానికి 10–12 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది.

పెరుగుదల నియంత్రణ మందుల వాడకం

అధిక సాంద్రత సాగులో వర్షాలు అధికంగా వచ్చినప్పుడు మొక్క పెరగకుండా నియంత్రించే హార్మోన్‌ను పిచికారి చేయాలి. మొక్కల ఎత్తును నియంత్రణతో కణుపుల మధ్య దూరం, కాయల మధ్య దూరం తగ్గి మొక్క గుబురుగా, కాయలు బరువుగా వచ్చే అవకాశం ఉంటుంది. పెరుగుదలను నియంత్రించటం వల్ల మొక్క నుంచి ఏర్పడిన పూత అంతా కాయలుగా మారి పత్తి త్వరగా ఒకేసారి కోతకు వచ్చి పంట కాలం తగ్గుతుంది.

ఈ విధానంలో కలిగే లాభాలు...

ప్రస్తుత పరిస్థితుల్లో పత్తి తీత ఖర్చులు పెరగటం వల్ల అధిక సాంద్రత పత్తి సాగు యాంత్రీకరణకు అనుకూలం. పత్తి ఏరే యంత్రం ద్వారా ఒకేసారి ఏరుకోవచ్చు. కూలీల ఖర్చు తగ్గుతుంది.

పంట ముందుగా నవంబరు/డిసెంబరు నెలలోనే చేతికి రావడం, ఒకేసారి పూత, కాయలు రావడం వల్ల గులాబి రంగు పురుగు తాకిడి నుంచి బయటపడుతుంది

రెండో పంట సాగుకు అనుకూలం. డిసెంబరులో పంట తీసిన తర్వాత రెండో పంటగా పెసర, మినుము లాంటి అపరాల పంటలను సాగు చేసుకుంటే నేల సారవంతమవుతుంది. తద్వారా తర్వాత విత్తే పంటకు ఎరువుల మోతాదు తగ్గుతుంది.

ఈ పద్ధతిలో ఎకరాకు సుమారు 20–30 శాతం అధిక దిగుబడిని సాధించే అవకాశం ఉంటుంది.

అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇటీవల ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులతో కిసాన్ మేళా నిర్వహించాం. సంప్రదాయ పత్తి సాగు కన్నా ఇది ఎంతో మేలైన పద్ధతి. జిల్లాలోని పదకొండు మండలాల్లో రైతులు ఈ విధానంలో సాగు చేస్తున్నారు. డాక్టర్ ఎ.శైలజ, ప్రోగ్రాం కోఆర్డినేటర్, కేవీకే, వైరా

# సోదాల కలకలం.. నేతల్లో కలవరం

ఆసిఫాబాద్: శాసనసభ పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో మంచిర్యాల, కుమురం భీం జిల్లాలో ఐటీ అధికారుల దాడులు కలకలం సృష్టించాయి. ఎన్నికల ప్రచార హడావుడిలో ఉన్న నాయకులు ఈ దాడులతో ఉలిక్కిపడ్డారు. పలువురు నాయకులతో పాటు జిన్నింగ్ మిల్లుల యజమానులు, నేతల ఇళ్లే లక్ష్యంగా తనిఖీలు కొనసాగాయి. దాడులు జరుగుతున్న ఇళ్ల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. సమాచారం బయటకు పొక్కకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంట్లో ఐటీ సోదాలు చేయడంపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. నిరసనగా చెన్నూరులో హస్తం శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి.

పక్కా పథకం ప్రకారం అధికారులు దాడులకు పాల్పడినట్లు స్పష్టమవుతోంది. ఏక కాలంలో దాడులు చేసిన అధికారులు ఆయా ప్రాంతాలకు సోమవారం రాత్రే చేరుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దాడులు చేసే ప్రాంతాలకు సమీపంలో బస చేసి ఉదయం ఆరు గంటల్లోపే సోదాలు మొదలు పెట్టారు.

డబ్బులు లెక్కించే యంత్రాలు..!

కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన కాసం శ్రీనివాస్, సీహెచ్ గంగన్న, చిలువేరి సత్యనారాయణ ఇళ్లతోపాటు కాగజ్‌నగర్ క్రాస్‌రోడ్‌లో వీరికున్న రెండు జిన్నింగ్ మిల్లుల్లో అధికారులు సోదాలు చేశారు. ఇదే సమయంలో ఆసిఫాబాద్‌కు చెందిన జివానీ రఫీక్ ఇంట్లో, అతడి జిన్నింగ్ మిల్లులో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. రెబ్బెన మండలం కాగజ్‌నగర్ క్రాసురోడ్డు సమీపంలోని రెండు జిన్నింగ్ మిల్లులపై ఆదాయపు పన్ను శాఖ(ఐటీ) అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సమయంలో అధికారులు పలుమార్లు బయటకు వచ్చి డబ్బులు లెక్కపెట్టే యంత్రాలను లోపలికి తీసుకెళ్లారు. ఆసిఫాబాద్‌లో రూ.6 కోట్లకు సంబంధించిన నగదుకు లెక్కలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లుగా సమాచారం.

ఆసిఫాబాద్‌కు చెందిన జిన్నింగ్ వ్యాపారి జివానీ రఫీక్ ఇటీవల సీఎం కేసీఆర్ సభలో భారాసలో చేరారు. కాగజ్‌నగర్‌కు చెందిన ముగ్గురిలో కాసం శ్రీనివాస్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్‌తోపాటు ఐటీ దాడులు జరిగిన మరో ఇద్దరు సైతం భారాసకు అనుకూలంగానే ఉన్నారు. తాండూరులో జరిగిన తనిఖీల్లో అన్ని పార్టీలకు చెందిన జిన్నింగ్ మిల్లుల యజమానులు ఉన్నారు. మరోవైపు భాజపా నుంచి ఇటీవలే పార్టీ మారిన వివేక్ వెంకటస్వామి ఇంట్లో ఐటీ దాడులు చర్చనీయాంశమయ్యాయి. రాజకీయ కోణంలో సోదాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

ఆన్‌లైన్ లావాదేవీలే లక్ష్యంగా..



ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన రోజు నుంచి అధికారులు ఆయా బ్యాంకుల పరిధిలో ఆన్‌లైన్ లావాదేవీలపైనా నిఘా ఉంచారు. రూ.కోట్లలో జరిగే లావాదేవీలపైనా దృష్టి సారించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే రెండు జిల్లాల్లో ఐటీ అధికారుల తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. ఇంత భారీ మొత్తంలో సొమ్ము ఎవరు పంపించారు. వారికి ఎవరి నుంచి ఈ డబ్బులు సమకూరాయనే విషయంపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు ఖాతాల పరిశీలన కోసమే బ్రాంచ్ మేనేజరులను అధికారులు పలుమార్లు సంప్రదించారు.

నేతల బినామీలేనా..?


రాష్ట్రంలో ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో వ్యాపారులు, కొందరు నేతలపై ఇటీవలే ఐటీ దాడులు జరిగాయి. వివిధపార్టీల నేతలపై రాష్ట్ర వ్యాప్తంగా ఐటీ దాడులు సాగుతున్నాయనే వాదన ఉంది. పోలింగ్ సమయంలో ప్రజలను ప్రలోభ పెట్టడానికే కొందరు నేతలు భారీగా నగదును వారి బినామీలైన వ్యాపారుల వద్ద ఉంచారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. అయితే పోటీలో ఉన్న నేతలు ఇప్పటికే నగదును సురక్షిత ప్రాంతాలకు తరలించారనే ప్రచారం సైతం జరుగుతోంది. కుమురం భీం, మంచిర్యాల జిల్లాలో మరో రెండూ మూడు రోజుల పాటు ఐటీ దాడులు కొనసాగనున్నాయనే సమాచారంతో వ్యాపారులు, నేతల్లో గుబులు రేగుతోంది.

# తప్పుల తడకగా.. ఓటరు జాబితా!

నిర్మల్ : ఎన్నికల తేదీ దగ్గరపడుతోంది. ఈ నేపథ్యంలో ఓటరు జాబితా ఎంతో కీలకం. అలాంటి జాబితా రూపొందించడంలో అధికారుల వైఫల్యం స్పష్టమవుతోంది. చనిపోయిన వారికి జాబితాలో చోటు కల్పించగా.. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఇందులో లేవు. ఫలితంగా ఇది తప్పుల తడకలుగా తయారైంది. ఇప్పటికే జాబితాను పరిశీలించిన పలువురు నాయకులు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ చీటీల పంపిణీ మొదలైన ఈ సమయంలో అసలు జాబితాలో తమ పేర్లున్నాయో లేదో తెలియక సామాన్య ప్రజానీకం ఆందోళన చెందుతున్నారు.

నిర్లక్ష్యం వీడక..స్థానికంగా 30వ వార్డుకు చెందిన ఓ యువకుడు హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. స్థానికంగా ఉన్న సిబ్బందికి ధ్రువపత్రాలు అందజేశాడు. తీరా జాబితాలో చూసుకుంటే పేరు లేదు. జాబితాలో పేరు రాకపోతే ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని సదరు యువకుడు ప్రశ్నిస్తున్నాడు.

జిల్లా పాలనాధికారి ఇటీవల పట్టణంలోని ఓ పోలింగ్ కేంద్రం తనిఖీకి వెళ్లారు. ఆ సమయంలో అక్కడ సిబ్బంది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. విధిగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ రెండు ఉదాహరణలు చూస్తే.. క్షేత్రస్థాయిలో బీఎల్‌ఓలు ఎలా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల నోటిఫికేషన్ సమయంలోనే ఓటరు జాబితా నమోదును పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల కమిషన్ సూచించింది. తదనుగుణంగా జిల్లాస్థాయి ఎన్నికల అధికారులు సిబ్బందికి తగిన ఆదేశాలు జారీచేశారు. ఇంటింటికి వెళ్లి తప్పొప్పులు సవరించాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న


ELECTORAL ROLL 2023 S29 Telangana

Part No. : 238

No. Name and Reservation Status of Assembly Constituency : 9 - NIRMAL (GENERAL)

No. Name and Reservation Status of Parliamentary Constituency(ies) in which the Assembly Constituency is located : 1 - ADILABAD (ST)

1. Details of Revision

Year of Revision: 2023

Qualifying Date: 01-10-2023

Type of revision: Second Special Summary Revision 2023

Roll Identification

3. Polling station details

No. and Name of Polling Station :

Address of Polling Station :

Type of Polling Station (Male/Female/General): GENERAL

Number of Auxiliary Polling Stations in this part : 0

4. NUMBER OF ELECTORS

| Starting Serial No. | Ending Serial No. | Male | Female | Third Gender | Total |
| --- | --- | --- | --- | --- | --- |
| 1 | 776 | 364 | 394 | 0 | 758 |

వారి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కానీ, కొందరు సిబ్బంది ఆ విషయాన్ని విస్మరించారు. అలసత్వం ప్రదర్శించారు. మొక్కుబడిగా పనికానిచ్చేశారు. ఫలితంగా జాబితా మొత్తం తప్పులతడకలుగా మారింది

మార్పు నామమాత్రం..ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఉన్నతీకరణ చేపట్టి తాజాగా సవరణ జాబితాను ప్రకటించారు. అయితే, ఇదంతా మొక్కుబడిగా జరిగింది. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో చాలామంది తమ పేర్లు రాలేదని వాపోతున్నారు. గత నెల 10వ తేదీన ప్రకటించిన వివరాల ఆధారంగా.. జిల్లాలోని నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాల పరిధిలో ఓటర్ల సంఖ్య 7,11,190. తాజాగా నవంబరు 10న ప్రకటించిన జాబితా ఆధారంగా ఈ సంఖ్య 7,24,319గా ఉంది. రెండు జాబితాల మధ్య తేడా 13,129.

మృతుల పేర్లు..చిత్రంలో పక్కపక్కనే ఉన్న తల్లి, కుమారుడు నిర్మల్ పట్టణంలోని బాగులవాడకు చెందిన వారు. కొంతకాలం కిందట వీరిద్దరూ మృతి చెందారు. అయినా.. వీరి పేర్లు జాబితాలో కొనసాగుతున్నాయి పాత జాబితాను సవరణ చేస్తూ తాజాగా నవంబరు 10న రెండో ప్రత్యేక పునఃశ్చరణ–2023 పేరిట కొత్త ఓటరు జాబితాను విడుదల చేశారు అధికారులు. ఇందులోనూ మృతిచెందిన వారి పేర్లు అలాగే కొనసాగడం విడ్డూరం.

అలాగే కొనసాగింపు...ఇందులో డెత్ అని రాసి ఉన్న ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. అయినా సిబ్బంది ఆ విషయాన్ని విస్మరించారు. సవరణ జాబితాలోనూ వారి పేర్లను కొనసాగించారు. ఈ రెండే కాదు. నియోజకవర్గంలో పరిధిలో చాలామంది మృతిచెందిన వారి పేర్లు జాబితాలో అలాగే కొనసాగిస్తుండటం అధికారుల పనితీరును అపహాస్యం చేస్తోంది.

# వణుకు పుట్టిస్తున్నాయి!

నిర్మల్ : ఈ ఏడాది శీతాకాలం మొదలు కావడంతో రోజు రోజుకూ చలి తీవ్రత పెరుగుతోంది. ప్రజలకు ఒంటికి చలి పెడుతుండగా ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు మాత్రం వెన్నులో కూడా వణుకు పుట్టిస్తోంది. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ప్రజల నాడీ అందకపోవడంతో గెలుపు అంత సులువు కాక చలిచెమటలు పడుతున్నాయి. పోలింగ్‌కు ఎనిమిది రోజుల సమయం ఉండటం.. గతానికి భిన్నంగా చాలా చోట్ల త్రిముఖ, కొన్ని స్థానాల్లో చతుర్ముఖ పోటీ నెలకొని ఉంది. రోజు రోజుకు రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. కప్పల తక్కెడలా ఎవరు ఏ పార్టీలోకి గోడ దూకుతారో తెలియక ఒంటికి తాకే చలికి తోడు ఓట్ల బెంగతో చలి మరింత కాకరేపుతోంది.

కట్టడితో బేజారు

ఎన్నికల్లో అక్రమాల నిరోధానికి అటు ఎన్నికల సంఘం, ఇటు ఈడీ, ఐటీ అధికారులు జిల్లాలో దాడులు నిర్వహిస్తుండటం అభ్యర్థుల గుండెల్లో దడ పుట్టిస్తోంది. ఎన్నికల్లో పంచడానికి తమ బంధువులు, అనుయాయుల వద్ద ఉంచిన డబ్బు ఎక్కడ పట్టుబడుతుందో, అది తమ గెలుపోటములపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారు.

రె'బెల్'.. గుండెల్లో గుబుల్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొన్ని స్థానాల్లో తిరుగుబాటు అభ్యర్థులు బరిలో ఉండగా, మరి కొన్ని స్థానాల్లో గతంలో బరిలో నిలిచి నాయకులు, ప్రజా బలం ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు ఇతర పార్టీల్లో చేరి గుబులు పుట్టిస్తున్నారు. దీంతో పగటి పూట ముచ్చెమటలు పడుతుండగా రాత్రి పూట చలి చెమటలు పడుతున్నాయి.

ఓట్ల చీలిక

ఈసారి ఎన్నికలు హోరాహోరీగా సాగుతుండటంతో ప్రతి ఓటు కీలకం అయిింది. ఇదే క్రమంలో చిన్నా చితక పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచి ఓట్లను చీల్చే అవకాశం ఉండటంతో అది ఎవరి కొంప ముంచుతుందో అన్న బెంగ అభ్యర్థులను పీడిస్తోంది.

# యాసంగి ధాన్యం సేకరణ లక్ష్యం కుదింపు

ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ లక్ష్యాన్ని ప్రభుత్వం భారీగా కుదించింది. మార్కెట్‌లో తాజా పరిస్థితులకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. పంట సాగు చేసిన సమయం, సాగు విస్తీర్ణం, పంట కోతకు వచ్చే ముందు వ్యవసాయ శాఖ నివేదిక ఆధారంగా పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణలో 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. కానీ.. దిగుబడుల నాణ్యత, కేంద్రాలకు వస్తున్న ధాన్యం, మిల్లర్ల కొనుగోళ్లు, పొరుగు రాష్ట్రాల వ్యాపారుల ప్రభావం, అకాల వర్షాలతో పంట నష్టం వంటి కారణాలతో ఉమ్మడి జిల్లాలో సేకరణ మందగించింది. ఇది గమనించిన ప్రభుత్వం లక్ష్యం భారీగా తగ్గించింది.

136 కేంద్రాల ఏర్పాటు.. భద్రాద్రి జిల్లాలో 136 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు అధికారులు లక్ష్యం నిర్దేశించారు. ఇది ఉమ్మడి ఖమ్మం లక్ష్యంలో భాగమే. ఈ నెల 25వ తేదీ నాటికి మొత్తం 3,135 మంది రైతుల నుంచి 21,908.600 మెట్రిక్ టన్నులను మాత్రమే కొనుగోలు చేశారు. పలు మండలాల్లో పంట కోత ఆలస్యంగా జరుగుతుందని, మరో ఐదు వేలలోపు మె.ట. ధాన్యం నిల్వలు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అకాల వర్షాలొస్తే ధాన్యం తడవకుండా భద్రపరిచేందుకు జిల్లాలోని భద్రాచలం, పాల్వంచ, టేకులపల్లి, దమ్మపేట మండలాల్లో నాలుగు గోదాములు తాత్కాలికంగా అందుబాటులో ఉంచుతున్నట్లు నిర్వాహకులకు కలెక్టర్ అనుదీప్ సమాచారమిచ్చారు. యాసంగి ధాన్యం సేకరణ లక్ష్యం కుదింపుపై భద్రాద్రి జిల్లా పౌర సరఫరాల శాఖ డీఎం త్రినాథ్‌బాబును



'న్యూస్‌టుడే' సంప్రదించగా.. రైతులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యం నిల్వలు, కొనుగోలు కేంద్రాల్లోని రాసుల ఆధారంగా తాజాగా ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం స్థాయిలో సేకరణ లక్ష్యం కుదించింది. ప్రస్తుతం మిల్లుల వద్ద దిగుమతుల్లో జాప్యం కాకుండా పర్యవేక్షిస్తున్నాం.

కారణాలివీ... ఏడాది యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లు కొంత ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. అప్పటికే పంట కోత కోసిన వారు ధాన్యాన్ని సమీప కొనుగోలు కేంద్రాలు, పంట కల్లాల్లోనే రాసులుగా పోశారు. అనుకోకుండా అకాల వర్షాలు కురవడంతో రాసులు తడిశాయి. కొనుగోలు కేంద్రాల ప్రారంభం కూడా జాప్యమైంది. అటు వరుస వర్షాలు వీడలేదు. ఇటు పొడి వాతావరణం ఉన్నప్పుడల్లా రైతులు ఆగమేఘాల మీద కోతలు కోశారు. కొద్ది రోజుల్లోనే రాసులు పోటెత్తడంతో పాటు కొనుగోళ్లలో జాప్యం తలెత్తింది. ఫలితంగా ఏప్రిల్‌తో పాటు ఈ నెల ఇటీవల వరకు 'కల్లాల్లో కలవరం' వాతావరణమే కనిపించింది. ఓ వైపు బాధిత రైతులు తడిసిన రాసులు ఆరబెట్టుకుంటూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల కోసం నిరీక్షిస్తుంటే..వారిని చూసి మిగతా వారు భయంతో దళారులకు అందినకాడికి తెగనమ్ముకున్నారు. కాంటాలు, మిల్లుల్లో దిగుమతిలో తీవ్ర జాప్యం వెరసి.. బయటి వ్యాపారులు పెట్టిన ధరకే ధాన్యం వదిలేశారు. ధాన్యం తడిసిందని, నాణ్యత లేదని, నూకల శాతం ఎక్కువ ఉందంటూ కొందరు మిల్లర్లు క్వింటాకు ఐదు నుంచి పది కిలోల వరకు కోత విధించడంతో ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. ఇవన్ని కష్టాలు పడలేక పంటను బయటి వ్యాపారులకు కట్టబెట్టడం రైతుల వంతైంది. పదిరోజులుగా తారెత్తిస్తున్న ఎండలతో మిల్లుల్లో పనిచేసే హమాలీలు బస్తాలు సరిగా దించలేకపోతున్నారు. పలు ప్రాంతాల్లో సీజన్ పనులకు వచ్చిన బిహార్, ఒడిశా రాష్ట్రాల హమాలీల్లో కొందరు వేసవి తాపం తాళలేక సొంతూళ్లకు వెళ్తున్నారు. ఆయా ప్రతికూలతల కారణంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో లక్ష్యం మేర ధాన్యం సేకరణ జరగలేదు.

# మెరుగైన సేవలే లక్ష్యం

వరంగల్ : ఆర్టీసీని ప్రజలకు మరింత దగ్గరకు చేసేందుకు సంస్థ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆర్టీసీ డిపోలు పలు గ్రామాలకు దూరంగా ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో బస్సు ప్రయాణ సమస్యలతో పాటు శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన బస్సులు తీసుకోవాలంటే గ్రామీణులకు అవస్థలు తప్పడంలేదు. ఈ సమస్యను దూరం చేసి ఆర్టీసీ వైపు ప్రజలను ఆకర్షించేందుకు అన్ని గ్రామాల్లో బస్ అధికారులను నియమించాలని సంస్థ నిర్ణయించింది. దీనిలో భాగంగా ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లోని తొమ్మిది డిపోల పరిధిలో 165 మందిని నియమించారు.

సేవలను వివరిస్తారు

గ్రామ బస్ అధికారులు ఆర్టీసీ ద్వారా అందించే సేవలను ప్రజలకు వివరిస్తారు. సురక్షిత ప్రయాణానికి బస్సులనే ఆశ్రయించాలని సూచిస్తారు. దివ్యాంగులు, విద్యార్థులకు రాయితీ పాస్‌లు ఇస్తున్న నేపథ్యంలో ఆర్టీసీని కాపాడుకోవాల్సిన అవసరం గురించి చెబుతారు. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించి ఆర్టీసీ అధికారులకు చేరవేస్తారు. శుభ కార్యాలయాలకు అద్దె బస్సుల బుకింగ్‌కు గతంలో డిపో వరకు వెళ్లాల్సి వచ్చేది. ఇక మీదట విలేజ్ బస్ అధికారిని సంప్రదిస్తే సరిపోతుంది. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు, కల్యాణ మండపాల నిర్వాహకులకు తమ చరవాణి నంబరు అందించి ఆర్టీసీ కార్యక్రమాలను వారికి వివరిస్తారు.

ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారికి..

గ్రామాల్లో నివసించే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు ఇతర ఉద్యోగులను గ్రామ బస్ అధికారులుగా నియమించారు. ప్రజలతో మంచి సంబంధాలుండి స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారికి నియామకంలో ప్రాధాన్యం ఇచ్చారు. పెద్ద గ్రామాలకు ఒకరు, రెండు, మూడు చిన్న గ్రామాలకు ఒకరు చొప్పున, ఒకరికి 5 గ్రామాలు మించకుండా నియమించారు. నగరాల్లో వార్డుల వారీగా బస్సు అధికారులను నియమించారు.

అర్హులను నియమించాం– శ్రీలత, ఆర్టీసీ రీజినల్ మేనేజర్

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్హులైన వారిని గ్రామ బస్ అధికారులుగా నియమించాం. విధులపై పూర్తిస్థాయిలో వారికి సమాచారం ఇవ్వాలి. మరికొన్ని రోజుల్లో వీరు పూర్తి సేవలు అందిస్తారు. వారికి ఆర్టీసీ సంస్థ రూపొందించిన ప్రత్యేక బుక్‌లెట్ అందిస్తాం. క్షేత్రస్థాయిలో ప్రయాణికుల అవసరాలు ఎప్పటికప్పుడు గుర్తించి సేవలందిస్తారు.

# ముక్కల రవాణాకు దిక్కేదీ?



ఖమ్మం : మొక్కజొన్న సాగు చేసిన రైతు పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందాన తయారైంది. మొదట్లో అకాల వర్షాలు, గాలిదుమారాలు ఆగమాగం చేశాయి. ఇంటిల్లిపాదీ నానా తిప్పలు పడి పంట నూర్పిడి చేసి కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే ఇక్కడా దయనీయ పరిస్థితే.. మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో మక్కలు కాంటా వేసి ఇరవై రోజులు అవుతున్నా నేటి వరకూ బస్తాలు రవాణా చేయడంలేదు. ఇది చాలదన్నట్లు లారీ డ్రైవర్లు దోపిడీ చేస్తున్నారు. దీంతో కాంటాలు వేసిన తమ మక్కల బస్తాల వద్ద రైతులు కంటికి కునుకులేకుండా కాపలా కాయాల్సి వస్తోంది. ఎప్పుడు వర్షం వస్తుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. అయినా రవాణా విషయమై అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

జిల్లాలో యాసంగిలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ నెల 25వ తేదీ నాటికి 1.13 ల.మె.టన్నులు కొనుగోలు చేశారు. నెలాఖరున కొనుగోళ్లు పూర్తయ్యే నాటికి మరో 15 వేల మె.టన్నుల కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నారు. గతేడాది ఇదే సీజన్‌లో పంట సాగు సమయంలో 3 ల.మె.టన్నులు సేకరించాలని నిర్ణయించినా, చివరకు లక్ష మెట్రిక్ టన్నులకు లక్ష్యం కుదించారు. కానీ 73 వేల మెట్రిక్ టన్నులే కొనుగోలు చేశారు.

'నాగులవంచ'కు 200 ట్రిప్పులు అవసరం

చింతకాని మండలం వ్యాప్తంగా చింతకాని, నాగులవంచ ఏపీసీఎస్‌ల ఆధ్వర్యంలో మూడు, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మరో మూడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకూ కాంటాలు వేసిన పంట రవాణాకు 350 లారీల ట్రిప్పులు అవసరం ఉంది. ఒక్క నాగులవంచ సహకార సంఘానికే 200 లారీల ట్రిప్పులు అవసరమని మార్క్‌ఫెడ్‌కు పీఏసీఎస్ అధికారులు ఇండెంట్ పంపారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సంఘం పరిధిలో ఆదివారం వరకూ 22 వేల క్వింటాళ్లు కాంటాలు వేసి రవాణాకు సిద్ధంగా ఉన్నాయి. వీటిలో ఒక్క పాతర్లపాడులోనే 18వేల బస్తాలు కాంటాలు వేసి ఉండటం గమనార్హం. వాటిని లారీలో లోడ్ చేసేంత వరకూ రైతులదే బాధ్యత అని మార్క్‌ఫెడ్ అధికారులు తేల్చి చెప్పటంతో రైతులు పట్టాలు వెంటబెట్టుకుని రాత్రింబవళ్లూ కల్లాల వద్ద కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

యాసంగి ధాన్యం సేకరణ లక్ష్యం కుదింపు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ లక్ష్యాన్ని ప్రభుత్వం భారీగా కుదించింది. మార్కెట్‌లో తాజా పరిస్థితులకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. పంట సాగు చేసిన సమయం, సాగు విస్తీర్ణం, పంట కోతకు వచ్చే ముందు వ్యవసాయ శాఖ నివేదిక ఆధారంగా పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణలో 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. పంట కోత మొదలైన తర్వాత దిగుబడుల నాణ్యత, కేంద్రాలకు వస్తున్న ధాన్యం, మిల్లర్ల కొనుగోళ్లు, పొరుగు రాష్ట్రాల వ్యాపారుల ప్రభావం, అకాల వర్షాలతో పంట నష్టం వంటి కారణాలతో సేకరణ మందగించింది. ఇది గమనించిన ప్రభుత్వం లక్ష్యం తగ్గించింది. యాసంగి ధాన్యం సేకరణ లక్ష్యం కుదింపుపై ఖమ్మం జిల్లా పౌరసరఫరాల సంస్థ సహాయ మేనేజర్ నర్సింహారావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. 1.50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. తాజాగా రైతుల వద్ద ధాన్యం నిల్వలపై అధికారులు ఇచ్చే నివేదికల ఆధారంగా సేకరణ లక్ష్యం అంచనాలు మారుతుంటాయని ఆయన వివరించారు.

బస్తాకు రూ.8 ఇస్తేనే రవాణా

రైతుల అవసరాన్ని ఆసరాగా తీసుకొన్న కొందరు డ్రైవర్లు, లారీల యజమానులు బస్తాకు రూ.8లు ఇస్తే వెంటనే లారీలు తెస్తామని మెలికపెడుతున్నారు. వర్షాలు వస్తే బస్తాలు తడుస్తాయన్న భయంతో నేరడ, నాగిలిగొండకు చెందిన రైతులు ఒక్కో బస్తా(50 కిలోలు)కు రూ.8లు అదనంగా చెల్లిస్తున్నారు. దీంతో రైతుపై అదనపు భారం పడుతోంది.

లారీలు పంపిస్తాం: సునీత, మార్క్‌ఫెడ్ డీఎం

'నాగులవంచ సహకార సంఘం పరిధిలో లారీల కొరతతో సమస్య ఏర్పడింది. లారీలు పంపిస్తాం. రైతులకు ఇబ్బం దులు కలగనీయం. మొక్కజొన్న రవాణాకు సంబంధించి లారీ డ్రైవర్లకు బస్తాకు రూ.8లు ఇచ్చి రైతులే అలవాటు చేశారు.'

# పొదుపు మంత్రం.. పర్యావరణ హితం

ఖమ్మం : ఇంధనం పొదుపు చేయండి.. అనే నినాదాన్ని తరచూ వింటుంటాం.. ఇంధనమే కాదు.. నీరు, ఆహారం, ప్లాస్టిక్, సాధారణ, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఆరోగ్యం వంటి ఏడు ప్రధాన అంశాలపై ప్రజలను చైతన్యపరిచేందుకు 'లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్' అంటూ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీఎస్‌రెడ్కో) ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విద్యుత్తు, చమురు, గ్యాస్ వంటి వాటిని ఇంధనంగా గుర్తిస్తాం. వీటిని పొదుపు చేయడం ద్వారా తరిగిపోతున్న వనరులను సంరక్షించుకోవచ్చు. పర్యావరణానికీ మేలు కలుగుతుంది. మనముందున్న పొదుపు మార్గాలేమిటో చూద్దాం.

1. విద్యుత్తు

పైసా నిర్వహణ ఖర్చు లేకుండా ఉత్పత్తయ్యే సౌరవిద్యుత్తు వినియోగం పెంచుకోవాలి. దీనిపై రెడ్కో సంస్థ ఏటా రాయితీ పథకాలు అమలు చేస్తోంది.

2. ఇంధనంపెట్రోలు వినియోగాన్ని తగ్గించేందుకు ట్రాఫిక్ సిగ్నళ్లు, రైల్వే క్రాసింగుల వద్ద వాహనాల ఇంజిన్లు ఆఫ్ చేయాలి. వీలైతే దూరాన్ని బట్టి సైకిల్ వాడకాన్ని ప్రారంభించాలి. సీఎన్‌జీ/ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలి.

3. గ్యాస్‌పశువుల వ్యర్థాలతో ఉత్పత్తి చేసే బయోగ్యాస్‌ను ఉపయోగించాలి. సిలిండర్ వాడకాన్ని తగ్గించేందుకు అందుబాటులో ఉన్న ఉత్తమమైన మార్గమిది. ఇప్పటికే ప్రభుత్వం పలు జిల్లాలో ప్రయోగాత్మకంగా బయోగ్యాస్ (గోబర్ధన్) ప్లాంట్లు నిర్మిస్తుండగా.. భద్రాద్రి జిల్లాలోని పెనగడప ఇందుకు ఎంపికైంది.


4.రవాణా అవకాశముంటే ప్రజారవాణాకు ప్రాధాన్యమివ్వాలి. రైళ్లు, బస్సులు, లోకల్ సర్వీసులున్న చోట వ్యక్తిగత వాహనాల ప్రాధాన్యం తగ్గించాలి.

5. జల సంరక్షణ

వచ్చేది వర్షాకాలం సీజన్. సాధ్యమైనంత వరకు వర్షపు నీరు సద్వినియోగం చేసుకోవాలి. వర్షాలు సమృద్ధిగా కురవాలంటే అంతా.. చెట్లు నాటాల్సిందే.

6. ఈ–వేస్ట్

నిరుపయోగంగా మారిన సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాల కారణంగా నివాసాల్లో ఈ–వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వీటిని రీసైక్లింగ్ చేయాలి. ఉభయ జిల్లాల్లోని పట్టణాల్లో పురపాలక శాఖ ఆదేశాలతో జూన్ 5 వరకు నిర్వహిస్తున్న



'ట్రిబుల్ ఆర్' కేంద్రాకు వీటిని అందించవచ్చు.

7. ఆహారం

విలువైన ఆహారాన్ని చాలామంది వృథా చేస్తుంటారు. దీన్ని తగ్గించాలి. ఆరోగ్యం కోసం పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తినాలని వైద్యనిపుణులు చెబుతున్నారు.

8. ప్లాస్టిక్‌తడి, పొడి చెత్తను స్వచ్ఛ ఆటోలకు వేర్వేరుగా అందించి వ్యర్థాల నిర్వహణకు సహకరించాలి. పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగజేస్తున్న 'ఒకసారి వినియోగించే ప్లాస్టిక్' కవర్లు, బాటిళ్ల వాడకాన్ని తగ్గించాలి. వస్త్ర, నార సంచుల వినియోగం పర్యావరణానికి, జంతుజాలానికి శ్రేయస్కరం.

పైలట్ ప్రాజెక్టుగా మూడు మండలాలు ఎంపిక 'లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్' కార్యక్రమానికి రెడ్కో సంస్థ భద్రాద్రి జిల్లా సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఆయా మండలాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇంధన పొదుపు సహా ఏడు ముఖ్యాంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఖమ్మం నగరంలోని ప్రధాన నివాస కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీ కాలనీలు, బహుళ అంతస్తుల భవనాల్లో సైతం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు, ప్రైవేటు ఎలక్ట్రీషియన్లకు సైతం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

ప్రజా చైతన్యానికి కృషి– ఉమాకాంత్, మేనేజర్, టీఎస్ రెడ్కో

ప్రజారోగ్యం, పొదుపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలను చైతన్యపరచటమే మా లక్ష్యం. పలు అంశాలతో అవగాహన కల్పిస్తాం. భావి పౌరులను చైతన్యపరిచేందుకు పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం.

## హరితంపై ఎండ దెబ్బ

జగిత్యాల : కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో హరితనగరంలో భాగంగా ఎక్కడ స్థలం దొరికితే అక్కడ మొక్కలు నాటారు. వాటి సంరక్షణలో మాత్రం నిర్లక్ష్యం కనిపిస్తోంది. విభాగినుల మధ్య మాత్రం ప్రైవేటు ఏజెన్సీ చూసుకుంటుండగా, కూడళ్ల మధ్య, అంతర్గత వీధులు, రోడ్లకు ఇరువైపులా నాటిన వాటికి మాత్రం బల్దియానే పర్యవేక్షిస్తోంది. ఇంకేముంది ప్రతి రోజు మొక్కలను పరిశీలించాల్సి ఉండగా వదిలేశారు. వాడిపోతున్న మొక్కలునగరంలోని ప్రధాన రహదారులతోపాటు డివిజన్లలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో నాటిన మొక్కలకు ఎండదెబ్బ తగిలి వాడిపోతున్నాయి. భానుడి ప్రతాపంతో ఎండిపోతుండగా కనీసం దృష్టి సారించడం లేదు. ప్రతి రోజు ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టాల్సి ఉంటుంది. ట్యాంకర్లు రాకపోవడం, వచ్చినా మండుటెండల్లో నీరు పోస్తున్నారు. డివైడర్ల మధ్య రోజు విడిచి రోజు పోస్తుండగా డివిజన్లలో రెండు, మూడు రోజులకు ఒకసారి పోస్తుండటంతో కొన్ని మొక్కలు చనిపోయే దశకు చేరాయి.

# శిఖం భూములపై ఉదాసీనత

వరంగల్ : గ్రేటర్ వరంగల్ పరిధిలో చెరువులు, కుంటలు అన్యాక్రాంతమవుతున్నాయి. ప్రైవేటు వ్యక్తులు యథేచ్ఛగా ఆక్రమణలకు తెగబడుతున్నారు. వరంగల్– హనుమకొండ నగర నడిబొడ్డున భద్రకాళి చెరువును ఆక్రమిస్తుంటే రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. హనుమకొండ పద్మాక్షిగుట్ట రోడ్డులో వందల కొద్దీ టిప్పర్లతో మట్టిని తరలిస్తూ.. చెరువు నింపుతున్నారు. ఆరేడు నెలలుగా భద్రకాళి చెరువు శిఖం భూములు గుట్టు చప్పుడు కాకుండా రాత్రికి రాత్రి చదును చేస్తున్నారు. అడిగితే ప్రైవేటు పట్టా భూములని చెబుతున్నారు. పది రోజుల క్రితం భద్రకాళి చెరువు కట్టను తెంచేసి మురుగు మళ్లించారు. నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని, ప్రైవేటు వ్యక్తులు చెరువులో మట్టి నింపుతున్నారని సామాజిక కార్యకర్తలు ఫిర్యాదు చేసినా.. అధికారులు కదలడం లేదనే విమర్శలున్నాయి.

స్పందించని అధికారులు

హనుమకొండ ప్రాంతంలో కాకతీయ సమాధుల స్థలాల అన్యాక్రాంతంపై సామాజిక కార్యకర్త రాజు ఫిర్యాదు చేశారు. హనుమకొండ మండలం సర్వేనంబరు 910లో 8.03 ఎకరాలు, సిద్దేశ్వర గుండం సర్వేనంబరు 911లో 1.30 ఎకరాలు ప్రభుత్వ భూములే అని అప్పటి హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, ఆర్డీవో వాసుచంద్ర 20-12-2021 నాడు రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ భూములేనని అధికారులు సమాధానం ఇచ్చి ఆక్రమణలపై చర్యలు తీసుకోవడం లేదని సామాజిక కార్యకర్తలు, స్థానికులంటున్నారు. లెప్రసీ కాలనీ నుంచి ప్రైవేటు నర్సింగ్ కళాశాల వరకు భద్రకాళి చెరువు శిఖం భూములు చేజారే పరిస్థితులు



నెలకొన్నాయని చెబుతున్నారు.

హద్దులు తేల్చకపోవడంతో..హనుమకొండ పద్మాక్షిగుట్ట, న్యూశాయంపేట రోడ్డు, భద్రకాళి ఫోర్ షోర్ బండ్ దిగువన ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూములకు హద్దులు లేవు. ఎవరిష్టం వారిదే అన్నట్లుగా ప్రైవేటు వ్యక్తులు హద్దులు ఖరారు చేసి, ప్లాట్లు చేసి అమ్ముతున్నారు. ఇప్పటికే భద్రకాళి చెరువు, పద్మాక్షమ్మ, సిద్దేశ్వరస్వామి, వీరపిచ్చమాంబ, హనుమకొండ గుట్ట స్థలాల అన్యాక్రాంతంపై లోకాయుక్త న్యాయస్థానం సీరియస్‌గా ఉంది. వచ్చే జూన్ నెలాఖరు నాటికి సమగ్ర సర్వే చేసి నివేదిక ఇవ్వాలని న్యాయమూర్తి జిల్లా దేవాదా య శాఖాధికారులు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇంతవరకు అడుగు పడటం లేదు. సర్వే చేస్తే వాస్తవాలు బయట పడే అవకాశాలు న్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

# జిల్లాలో గంజాయి మాఫియా!!

మహబూబాబాద్ : నిషేధిత గంజాయి, గుడుంబా బెల్లం మానుకోటకు భారీగా చేరుకుంటోంది. నిఘా పెట్టి కట్టడి చేస్తున్న యంత్రాగానికి స్మగ్లర్లు సవాల్ విసురుతున్నారు. పోలీసులు పట్టుకుంటున్నది కొద్దిగా ఉంటున్నా.. పెద్ద మొత్తంలో చేరాల్సిన చోటికి చేరుతున్నట్లు సమాచారం. పట్టణాల్లో, మండల కేంద్రాల్లోనూ యువతే లక్ష్యంగా విక్రయాలు కూడా చేపడతున్నట్లు వినికిడి. ఈ నెల 11న మహబూబాబాద్, నెల్లికుదురు మండలాలకు చెందిన ముగ్గురు యువకులు వ్యవసాయ పొలం వద్ద భద్రపరిచిన 150 కిలోల గంజాయిని హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా నెల్లికుదురు పోలీసులు పట్టుకున్నారు. తాజాగా తొర్రూరులో ద్విచక్ర వాహనంపై రెండు కిలోల గంజాయిని తరలిస్తున్న యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. ఇక్కడే కాకుండా వివిధ జిల్లాల పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ గంజాయి స్మగ్లర్లు పట్టుబడితే అందులోనూ జిల్లాకు చెందిన వారే ఉంటుండడం గమనార్హం. కాగా ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి భారీగా దిగుమతి చేసుకొని అమ్మకాలు చేయడంతో పాటు ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. అడ్డుకట్టు వేయడానికి పోలీసులకు ఒక పరీక్షగా మారింది.

సిగరెట్లు విక్రయం

మత్తు కలిగించే ఈ గంజాయిని మహబూబాబాద్, తొర్రూరు, కురవి, డోర్నకల్, మరిపెడ, నర్సింహులపేట ప్రాంతాల్లో చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఈ రూపకంగానే కాకుండా మహబూబాబాద్ పట్టణంలో సిగరెట్లలోనూ గంజాయిని పెట్టి అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం. రూ.250కి ఒక్కటి చొప్పున..తొర్రూరు పట్టణ ప్రాంతంలోనూ రూ.50 నుంచి రూ. 150 చొప్పున ప్యాకెట్లను విక్రయిస్తున్నట్లు వినికిడి. ఈ దందా అంతా శివారు ప్రాంతాల్లోనే కొనసాగుతున్నట్లు ఆరోపణలున్నాయి. సుమారు నెల రోజుల కిందట మానుకోటలో ఓ యువకుడు గంజాయి సిగిరెట్ తాగి తాను ఉంటున్న కాలనీల్లో హంగామా సృష్టించడంతో ఆ ప్రాంతవాసులు డయల్ 100కు ఫోన్ చేశారు. పోలీసులు అతడికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. ఈ విషయంలో బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచారు.

ఎక్కడి నుంచి వస్తుందంటే

జిల్లాకు చెందిన గంజాయి రవాణాదారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతూరు, సీలేరుతో పాటు రాష్ట్ర సరిహద్దులోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి అధిక మొత్తంలో తెచ్చి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు కార్లు, ఆటో, ట్రాక్టర్ల ద్వారా తెచ్చిన వారు ప్రస్తుతం ద్విచక్ర వాహనాల ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీదుగా జిల్లాలోకి చేర్చుతున్నట్లు తెలిసింది. మరిపెడ ప్రాంతం నుంచి ఎక్కువగా సరఫరా అవుతున్నట్లు సమాచారం. ఆ సరకును పొలాలు, అటవీ ప్రాంతాలున్న చోట్ల భద్రపరిచి ఫోన్ల ద్వారా ఆర్డర్లు తీసుకొని రాష్ట్ర రాజధాని ప్రాంతానికి రవాణా చేస్తున్నట్లు తెలిసింది.

అనర్థాలపై అవగాహన కల్పిస్తూ..గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న పట్టుబడుతున్న వారిలో ఎక్కువ శాతం యువతనే ఉంటుంది. పోలీసులు పాత నేరగాళ్లను గుర్తించి మరోసారి గంజాయి క్రయవిక్రయాలు చేయకూదదంటూ..వాటి కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నారు. అయినా వారిలో మార్పు రాకపోగా వ్యాపారానికి తమ పంథాను మార్చుకున్నట్లు తెలిసింది.

ప్రత్యేక నిఘా పెట్టాంరమణబాబు, డీఎస్పీ, మహబూబాబాద్

గంజాయి రవాణాపై నిఘా తీవ్రం చేశాం. రవాణాదారులపై చర్యలు తీసుకుంటున్నాం. అమ్మినా..నిల్వ ఉంచినా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాం. యువతను మత్తు నుంచి దూరం చేసేందుకు గ్రామాల్లో కళాజాత ద్వారా అవగాహన కల్పిస్తున్నాం.



## పూనం మాలకొండయ్య కుమారుడి వివాహ వేడుకకు సీఎం జగన్

తాడేపల్లి: సీఎం స్పెషల్ సీఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య కుమారుడి వివాహ వేడుకకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. పోరంకి ఎం కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుకలో వరుడు శ్రీధర్, వధువు అహల్యలను సీఎం ఆశీర్వదించారు.




దిల్లీ: ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత సిఖ్స్ ఫర్ జస్టిస్ నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో కుట్ర జరిగిందంటూ పశ్చిమ దేశాల పత్రికలు కథనాలు వెలువరించాయి. ఆ కుట్రను తాము భగ్నం చేశామని అగ్రరాజ్యం వెల్లడించినట్లు వాటిల్లో తెలిపాయి. ఈ విషయాన్ని అమెరికా అధికారులు భారత ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకొచ్చినట్లు సమాచారం. దీంతో ఈ వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలోనే భారత విదేశాంగశాఖ దీనిపై పరోక్షంగా స్పందించింది. అమెరికా ఇచ్చిన సమాచారాన్ని తాము పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అసలేం జరిగిందంటే.. తమ గడ్డపై గురుపత్వంత్ సింగ్ పన్నూను చంపేందుకు చేసిన ప్రయత్నాలను తాము భగ్నం చేశామని అమెరికా వెల్లడించినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ ఓ కథనం ప్రచురించింది. "ఈ అంశాన్ని మేం తీవ్రంగా పరిగణించాం. అంతేకాదు.. భారత ప్రభుత్వానికి చెందిన ఉన్నతస్థాయి అధికారుల వద్ద దీనిని ప్రస్తావించాం. ఈ విషయం వినగానే భారత అధికారులు ఆశ్చర్యంతో పాటు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై న్యూదిల్లీ తదుపరి దర్యాప్తు చేస్తుందని మాకు అర్థమైంది. రాబోయే రోజుల్లో దీని గురించి మరింత సమాచారం బయటకు వస్తుంది. ఈ కుట్రకు బాధ్యులైన వారికి శిక్ష పడాలని మేం భావిస్తున్నాం" అని అమెరికా జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి ఆండ్రీన్ వాట్సన్ చెప్పినట్లు సదరు కథనం పేర్కొంది. ప్రస్తుతం ఈ ఘటనపై అమెరికా ఎఫ్‌బీఐ దర్యాప్తు చేస్తున్నట్లు అగ్రరాజ్య అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే, ఈ కుట్ర గురించి అమెరికాకు ఎలా తెలిసింది? కుట్రను ఎలా భగ్నం చేశారన్న వివరాలను మాత్రం సదరు వర్గాలు బయటపెట్టలేదు. మరోవైపు దీనిపై స్పందించేందుకు అమెరికా ఎఫ్‌బీఐ, న్యాయశాఖ నిరాకరించింది.

**అది ఆందోళనకరం: భారత్ –** ఈ కథనాలపై అడిగిన ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీందమ్ బాగ్చి స్పందించారు. "భారత్–అమెరికా భద్రతా సహకారంపై ఇరు దేశాల మధ్య ఇటీవల కొన్ని చర్చలు జరిగాయి. వీటిలో భాగంగా వ్యవస్థీకృత నేరగాళ్లు, ఉగ్రవాదులు, వారి మధ్య బంధాలు, తదితర అంశాల గురించి అమెరికా అధికారులు కొంత సమాచారమిచ్చారు. ఆ సమాచార తీవ్రతను భారత్ గుర్తించింది. అది రెండు దేశాల భద్రతా ప్రయోజనాలకు ఆందోళనకరం. అమెరికా పంచుకున్న ఆ సమాచారాన్ని సంబంధిత శాఖలు పరిశీలిస్తున్నాయి" అని బాగ్చి వెల్లడించారు. సిఖ్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా.. వ్యవస్థాపకుల్లో గురుపత్వంత్ సింగ్ పన్నూ కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. ప్రస్తుతం అతడు కెనడాలో ఉంటున్నట్లు సమాచారం.




## తారెత్తిస్తున్న ఉల్లి ధర.. ఇప్పట్లో దిగి వచ్చేనా?

దిల్లీ: గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు తారెత్తిస్తున్నాయి. ఉల్లి ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించినప్పటికీ.. దాని పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. దేశవ్యాప్తంగా సగటున కేజీ ఉల్లిపాయల ధర రూ.48 పలికింది. అత్యధికంగా రూ.83 ఉన్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దేశరాజధాని దిల్లీలో రిటైల్ ధర రూ.80గా ఉంది. గత 15 రోజుల్లోనే ఉల్లి ధర అనూహ్యంగా పెరిగిపోయింది. అంతకుముందు రేట్లతో పోల్చితే దాదాపు రెట్టింపవ్వడంతో సామన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

మరోవైపు రాయితీ ద్వారా ప్రభుత్వం ఉల్లిని సరఫరా చేస్తున్నప్పటికీ.. అక్కడ కూడా కేజీ రూ.25 ఉంటోంది. ఉల్లి ధరల్లో వ్యత్యాసం ఎక్కువగా దిల్లీలోనే ఉన్నప్పటికీ.. దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఉల్లిధరలు భారీగానే పెరుగుతున్నాయి.

**ఉత్పత్తి తగ్గడమే కారణమా? :** ఉల్లి ధరల పెరుగుదలకు వివిధ కారణాలున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఉత్పత్తిలో కొరత ఏర్పడటమే కాకుండా.. పండగ సీజన్ కావడం వల్ల వినియోగం పెరిగిందని ఫలితంగా డిమాండ్ ఏర్పడి.. రేట్లు అమాంతం పెరిగిపోయాయని అంటున్నారు. దిల్లీ, రాజధాని పరిసర ప్రాంతాల్లోని రిటైల్ మార్కెట్‌లో కేజీ ఉల్లి ధర రూ.65–80 వరకు పలుకుతోందని చెబుతున్నారు. ఆన్‌లైన్‌లోనూ ఇంకాస్త ఎక్కువకే అమ్ముతున్నారు. ఉల్లి ఎక్కువగా పండే మహారాష్ట్రలో ఇటీవల చోటు చేసుకున్న భారీ వర్షాల వల్ల పంటలు చాలా వరకు దెబ్బతిన్నట్లు ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. ఫలితంగా రాబడి బాగా తగ్గిపోవడంతోపాటు, పంట చేతికందడం కూడా ఆలస్యమవుతోందని అంటున్నారు.

సాధారణంగా ఈ సమయానికి ఖరీఫ్ పంట మార్కెట్‌లోకి రావాల్సి ఉందనీ, అది ఆలస్యమవ్వడమే ధరలు మండటానికి ప్రధాన కారణమని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు.

**ఇప్పట్లో ధరలు దిగివచ్చేనా? :** ఈ ఉల్లి ధరల మంట దాదాపు మరో రెండు నెలలపాటు కొనసాగే అవకాశమున్నట్లు కనిపిస్తోంది. డిసెంబర్ చివరినాటికి ఖరీఫ్ పంట మార్కెట్లోకి వచ్చే సూచనలున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అయితే, భవిష్యత్‌లో ధరల నిర్ణయం, రాయితీ ధరలపై సరఫరా చేయడమనేది ప్రభుత్వం ఆధారపడి ఉంటుంది. డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఉల్లి నిల్వలను ఆగస్టు రెండో వారం నుంచే విడతల వారీగా మార్కెట్‌లోకి విడుదల చేసినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి రోహిత్‌కుమార్ సింగ్ వెల్లడించారు. ఇప్పటి వరకు 1.7 లక్షల టన్నుల ఉల్లిని 22 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు విడతల వారీగా సరఫరా చేసినట్లు ఆయన చెప్పారు. నేషనల్ కో ఆపరేటివ్ కన్జ్యూమర్ ఫెడరేషన్ (ఎన్‌సీసీఎఫ్), నేషనల్ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ (ఎన్‌ఏఎఫ్ఈడీ) ద్వారా రాయితీపై కిలో రూ.25కే అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నిన్ను మేము సైకో అని ఊరికే అనలేదు జగన్!

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "నిన్ను మేము సైకో అని ఊరికే అనలేదు జగన్! ప్రజారాజధాని అమరావతిలో సెక్రటేరియట్ టిడిపి ప్రభుత్వం కట్టింది. అందులో కూర్చుని ఇదేం రాజధాని అంటావు. విశాఖని రాజధాని చేస్తానంటావు. కోర్టుల ఆదేశాలున్నా వ్యవస్థల్ని బెదిరించి దొడ్డిదారిన ప్రభుత్వ కార్యాలయాల్ని తరలించేందుకు జీవోలిప్పిస్తావు. ఐటీ డెవలప్‌మెంట్ కోసం టీడీపీ సర్కారు కట్టిన మిలీనియం టవర్స్‌ని ఖాళీ చేయిస్తావు. వేల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే కంపెనీలని పక్క రాష్ట్రాలకు తరిమేస్తావు. వేలాది మందికి ఉద్యోగాలు లేకుండా చేసి రుషికొండని ధ్వంసం చేశావు. కైలాసగిరిని నాశనం చేశావు. విశాఖని విధ్వంసం చేసి ఆ శిథిలాలపై కూర్చుని ఏం చేస్తావు సైకో జగన్!



ఇంతా చేస్తే.. నీ పాలన ఎక్స్పైరీ డేట్ 3 నెలలు. మూడు నెలల నీ ముచ్చట ప్రజల సొమ్ము వేలకోట్లు తగలేస్తున్నావంటే నిన్ను సైకో అనే అనాలి" అంటూ లోకేష్ వ్యాఖ్యలు చేశారు.




## కన్నతండ్రి ఓటమే లక్ష్యంగా.. మాజీ ఎమ్మెల్యేపై కుమార్తె పోటీ!

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వివిధ పార్టీల అభ్యర్థులు.. తమ ప్రత్యర్థులను ఓడించేందుకు అనేక ఎత్తులు, వ్యూహాలు అమలు చేస్తుంటారు. అదే సమయంలో తమ కుటుంబీకులను గెలిపించుకునేందుకు ఎంతోమంది బంధుమిత్రుల మద్దతుతో ప్రచారం నిర్వహిస్తుంటారు. కానీ, రాజస్థాన్‌లోని ఓ నియోజకవర్గంలో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న వ్యక్తికి సొంత కుమార్తె నుంచే పోటీ ఉండటం, ఆయన ఓటమే లక్ష్యంగా ఆమె ప్రచారం చేస్తుండటం గమనార్హం. రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో 11 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇక్కడ 18 శాతం ఎస్సీ ప్రజలే. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఐదు స్థానాల్లో గెలుపొందగా.. భాజపా, బీఎస్పీ, స్వతంత్రులు రెండు స్థానాల చొప్పున విజయం సాధించారు. ఈసారి అల్వార్ రూరల్ నియోజకవర్గం (ఎస్సీ) నుంచి భాజపా అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జైరాం జాటవ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. 2013లో భాజపా తరఫున గెలుపొందిన ఆయనకు 2018లో మాత్రం ఆ పార్టీ నుంచి టికెట్ లభించలేదు. తాజాగా మరోసారి అవకాశం కల్పించడంతో గెలుపే లక్ష్యంగా జైరాం ముమ్మర ప్రచారం నిర్వహించారు. అయితే.. జైరాం కుమార్తె మీనా కుమారి (46) ఇదే స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. ఎన్నికల్లో గెలవడం పక్కనపెడితే.. తన తండ్రి ఓట్లను చీల్చాలనే లక్ష్యంతోనే పోటీలో దిగానని ఆమె చెప్పడం గమనార్హం. బాల్యం నుంచి తండ్రి తనను సరిగ్గా పట్టించుకోలేదని, కుటుంబాన్ని దురదృష్టంగా భావిస్తూ హింసించేవాడని ఆరోపించారు. అందుకే తండ్రికి వ్యతిరేకంగా బరిలో నిలబడ్డానని మీనా కుమారి ఆవేదన వ్యక్తం చేశారు.

**వేదనతోనే నాన్నపై పోటీ..** 'ఆయనకు మూఢనమ్మకాలు ఎక్కువ. సొంత కుమార్తెనే ఆయన గౌరవించడు. అలాంటప్పుడు ఇతరుల కూతుళ్లను ఎలా గౌరవిస్తాడు? నన్ను పదే పదే హింసించేవాడు. కొన్ని సందర్భాల్లో బంధువుల సహాయంతోనూ వేధించేవాడు' అని మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో మీనా కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. 'బేటీ బచావో, బేటీ పఢావో' అని వాళ్లే చెబుతుంటారని.. ఇలాగైతే మహిళలు ముందుకెలా వెళ్తారని ప్రశ్నించారు. మీనా కుమారి భర్త తారాచంద్ ఆమెకు మద్దతుగా నిలవడంతోపాటు ఎన్నికల ప్రచారంలోనూ పాల్గొంటున్నారు.

**కాంగ్రెస్ కుట్రేనన్న జైరాం..** తనకు వ్యతిరేకంగా సొంత కుమార్తె పోటీ చేస్తుండటంపై భాజపా అభ్యర్థి జైరాం జాటవ్ స్పందించారు. ఈ ఎన్నికల్లో ఆమె ప్రభావం ఏమీ ఉండదని.. తన ఓట్లు చీల్చాలని ప్రయత్నిస్తున్నప్పటికీ అది సాధ్యం కాదన్నారు. తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే టికారామ్ జూలీ మాత్రమేనని స్పష్టం చేశారు. కుమార్తె ప్రచారం వెనుక కాంగ్రెస్ హస్తం ఉందన్న ఆరోపించిన ఆయన.. ఆమెను ప్రలోభపెట్టి తనకు వ్యతిరేకంగా ప్రచారం చేయించేందుకు ఆరు నెలలుగా పని చేస్తోందని ఆరోపించారు. ఇదిలాఉంటే, మీనా కుమారి తొలుత భాజపా తరఫున టికెట్ ఆశించారు. ఆ క్రమంలో మీనా కుమారి, ఆమె సోదరుడి మధ్య భాజపా కార్యాలయం వద్దే తీవ్ర ఘర్షణకు దిగడం అప్పట్లో చర్చనీయాంశమయ్యింది. చివరకు జాటవ్‌కు టికెట్ దక్కడంతో ఆమె స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా 200 అసెంబ్లీ స్థానాలుండగా.. 199 చోట్ల నవంబర్ 25న ఒకేరోజు పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 3న లెక్కింపు, ఫలితాలు ఉంటాయి.




## సొరంగం నుంచి స్ట్రెచర్‌పై బయటికి.. రెస్క్యూ ట్రయల్ రన్ నిర్వహించిన ఎన్డీఆర్ఎఫ్

ఉత్తరకాశీ: ఉత్తరాఖండ్‌లో సిల్క్యారా టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ ప్రణాళిక ప్రకారం గురువారం రాత్రే వారిని బయటకు తీసుకొచ్చే ప్రక్రియ పూర్తి కావాల్సింది. కానీ, చివరి నిమిషంలో పనులకు ఆటంకం కలగడంతో ఈ ప్రక్రియ మరింత ఆలస్యం కానుంది. మరోవైపు కార్మికులను పైపు ద్వారా బయటకు తీసుకొచ్చే ప్రక్రియకు సంబంధించిన ట్రయల్ రన్‌ను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు విజయవంతంగా నిర్వహించాయి. ఇందులో భాగంగా 800 ఎమ్ఎమ్ వెడల్పు కలిగిన పైపు గుండా చక్రాలు ఉన్న స్ట్రెచర్‌ను లోపలికి పంపుతారు. పైపునకు అవతలి వైపు ఉన్న కార్మికులు దానిపై బోర్లా పడుకున్న తర్వాత దానిని బయటకు లాగుతారు. అనంతరం వారిని నేరుగా ఆసుపత్రికి తరలిస్తారు.

మరోవైపు లోపల ఉన్న కార్మికులు ఒత్తిడిని అధిగమించేందుకు వారికి లూడో, చెస్ వంటి బోర్డ్ గేమ్స్ అందివ్వనున్నట్లు సహాయ బృందంలోని మానసిక వైద్యుడు డాక్టర్ రోహిత్ గోండ్వాల్ తెలిపారు. "సొరంగంలో చిక్కుకున్న కార్మికులు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురవ్వకుండా చూసుకోవాలి. ప్రస్తుతం లోపల ఉన్నవారంతా బాగానే ఉన్నారు. ఒత్తిడిని అధిగమించేందుకు యోగా చేస్తున్నట్లు వాళ్లు మాతో చెప్పారు. దాంతోపాటు వారికి కొన్ని బోర్డ్ గేమ్స్ కూడా పంపిస్తాము" అని డాక్టర్ రోహిత్ గోండ్వాల్ తెలిపారు.

## ఎస్ఐ నియామకాలపై స్టే ఎత్తివేసేందుకు హైకోర్టు నిరాకరణ

అమరావతి: రాష్ట్రంలో ఎస్ఐ నియామక ప్రక్రియపై హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తివేసేందుకు డివిజన్ బెంచ్ నిరాకరించింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. ఎస్సై అభ్యర్థులకు ఎత్తు అంశంలో అన్యాయం జరగలేదని ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. 35 వేల మంది యువత భవిష్యత్ దృష్ట్యా స్టే ఎత్తివేయాలని కోరారు. ఈ మేరకు ఎత్తు కొలతలు తీసిన విధానాన్ని వీడియో వేసి చూపించారు.




**తప్పని తేలితే జరిమానా..** రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను తోసిపుచ్చిన ఉన్నత న్యాయస్థానం.. హైకోర్టు నియమించే బృందం సమక్షంలో అభ్యర్థులకు తిరిగి ఎత్తు కొలుస్తామని న్యాయమూర్తి తెలిపారు. అభ్యర్థులు తప్పుడు ఆరోపణలు చేసినట్టు నిరూపితమైతే ఒక్కో అభ్యర్థికి రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తామని హెచ్చరించింది. ఈ నెల 29న ఎంతమంది హాజరవుతారో తెలపాలని పిటిషనర్ తరఫు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 29కి వాయిదా వేసింది.

## జగన్ అక్రమాలు బయటపడితే తీహార్ జైలుకే



అమరావతి: సీఎం జగన్‌పై టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. "అనకొండ జగన్ రెడ్డి అవినీతి బాగోతం బహిర్గతం అయింది. జగన్ రెడ్డి అక్రమాలు ఒక్కొక్కటీ బయటకొస్తున్నాయి. లేని అవినీతిని చంద్రబాబుకు రుద్దే ప్రయత్నంలో బట్టబయలవుతున్న జగన్ రెడ్డి బండారం. కోర్టు నోటీసులపై స్పందించే ధైర్యం జగన్ రెడ్డికి ఉందా?, తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు వెనకేసుకున్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మరో రూ.2 లక్షల కోట్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టారు." అని ఆరోపించారు.

"మైకు దొరికితే చాలు నీతులు వల్లించే జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వాసుదేవ రెడ్డి సహా 41 మందికి కోర్టు నోటీసులివ్వడంపై ఏం సమాధానం చెబుతారు?, ప్రభుత్వ ప్రకటనలన్నీ ఏకపక్షంగా జగన్ రెడ్డికి చెందిన జగతి పబ్లికేషన్స్‌కు కట్టబెట్టారు. ప్రభుత్వ పనుల కోసం సిమెంటు సరఫరా కాంట్రాక్టుల్ని భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్, పెన్నా సిమెంట్స్‌కు ఇచ్చారు. 104, 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతలు, రామాయపట్నం, కాకినాడ పోర్టుల్ని తన అవినీతి కేసుల్లోని అరబిందోకిచ్చారు. తన బినామీలకు, తన అవినీతి సహ నిందితులకు ప్రభుత్వ ఆస్తులు ధారాదత్తం చేస్తూ అడ్డంగా దొరికిపోయాడు. జగన్ రెడ్డి చేసిన పాపాలన్నీ ఇప్పటికే బట్టబయలయ్యాయి. త్వరలోనే మిగిలిన నిజాలన్నీ బయటకొచ్చి అటు నుంచి తీహార్ జైలుకు పోవడం తథ్యం." అని అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు.

## దుర్గగుడి అభివృద్ధి పనులకు 7న సీఎం జగన్ శంకుస్థాపన



పశ్చిమ గోదావరి జిల్లా : విజయవాడలోని శ్రీ కనకదుర్గ, మల్లేశ్వరస్వామివార్ల ఆలయ అభివృద్ధి పనులకు డిసెంబర్ 7న సీఎం జగన్ చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్టు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. గురువారం రాత్రి పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడులో మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడ దుర్గమ్మ గుడిని రూ.225 కోట్లతో సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. డిసెంబర్ 8న రూ.125 కోట్లతో శ్రీశైలం క్షేత్రంలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు. రూ.60 కోట్లతో సింహాచల క్షేత్రం, రూ.80 కోట్లతో అన్నవరం క్షేత్రం, రూ.70 కోట్లతో ద్వారకాతిరుమల క్షేత్రంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

## ఫోటో స్టోరి: హూ ఈజ్ మ్యాడమ్ బావట్లీ?

ఊర్వశి రౌతేలా పరిచయం అవసరం లేదు. మెగా బాస్ చిరంజీవితో కలిసి స్టెప్పులేసే అవకాశం దక్కించుకుంది ఈ బ్యూటీ. ప్రస్తుతం దిల్ హై గ్రే - బ్లాక్ రోజ్ లాంటి భారీ చిత్రాల్లో నటిస్తోంది. జోసెఫ్ డి సామి రూపొందించనున్న ప్రాజెక్ట్‌లోను కూడా నటించనుంది. ఈ సినిమాకి టైటిల్ నిర్ణయించాల్సి ఉంది. తాజాగా తన కెరీర్ లో మరో క్రేజీ ఆఫర్ గురించి ఊర్వశి ఎంతో ఉబ్బితబ్బిబ్బవుతూ ప్రకటించింది. దీనికోసం అల్ట్రా స్టైలిష్ అవతార్ లో ప్రత్యక్షమై మతులు చెడగొట్టింది. హూ ఈజ్ దిస్ మ్యాడమ్ బావట్లీ? అంటూ నెటిజనులు ఈ లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ప్రతిసారీ అద్భుతమైన డ్రెస్సింగ్ సెన్స్‌తో ప్రేక్షకులను ఆశ్చర్యపరచడంలో విఫలం కాని ఊర్వశి మరోసారి హెడ్ టర్నర్ గా మారింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఊర్వశి డ్యాషింగ్ ఫ్యాషన్ సెన్స్ మరోసారి చర్చనీయాంశంగా మారింది. స్లీవ్‌లెస్ లేటెక్స్ ఫాక్స్ లెదర్ బస్టియర్ స్లీవ్‌లెస్ మిడి దుస్తులను ధరించింది. ఈ రూపం బోల్డ్ అండ్ చిక్ వైబ్‌ని క్రియేట్ చేసింది. ఈ



పింక్ కలర్ లెదర్ మిడీ దుస్తుల ధర రూ. 8,500. అమనా జ్యువెల్స్‌లోని ఉపకరణాలతో స్టైలిష్ దుస్తులను అలంకరించింది. ఈ డిజైనర్ ఆభరణాలు అధునాతనతను జోడించాయి. ఊర్వశి రూ. 5500 విలువైన మాక్సిమా షోల్డర్ డస్టర్ చెవిపోగులు, పాంగోలిన్ రింగ్ - మాక్సిమా రింగ్ లు ధరించగా ఒక్కొక్క రింగ్ ధర రూ. 2500. తన మణికట్టును రూ. 750 విలువైన స్కాలోప్ రిస్ట్ స్టాక్ 4 హ్యాండ్‌క్రాఫ్ట్ నగలతో అలంకరించుకుంది. దీనికి రూ. 6000 విలువైన ఒక అదనపు రిస్ట్‌ర్యాప్ ని యాడప్ చేసింది. ఊర్వశి లుక్‌లోని హైలైట్ ఏంటి అంటే? అమనా జ్యువెల్స్ బ్రాండ్‌కు చెందిన కళ్లద్దాలను ఎంపిక చేసుకోవడం. పక్షి ఈక ఆకారపు ఫ్రేమ్‌తో పాటు బీట్స్ అటాచ్‌మెంట్‌తో కూడిన ప్రత్యేకమైన కళ్లజోడును ధరించింది. దీని వెల రూ. 35,000. కళ్లజోడు గ్లామర్‌ను జోడించడమే కాకుండా నవ్యపంథా ఫ్యాషన్‌పై ఊర్వశి ఎంపికలను, ప్రవృత్తిని ఎలివేట్ చేసింది. ఊర్వశి మెడాలియన్ గోల్డ్‌లో ఇన్ఫినిటీ నానో బ్యాగ్‌ని ఎంపిక చేసుకుంది. దీని ధర రూ. 6,000. బ్యాగ్ మినీ హార్ట్-ఆకారపు డిజైన్‌ను కలిగి ఉంది. మొత్తం వస్త్రధారణ ఊర్వశి లుక్ ని ప్రత్యేకంగా మార్చేసింది అనడంలో సందేహం లేదు. ఈ మొత్తం లుక్ కోసం ఏకంగా రూ. 70,000 పైగా ఖర్చు చేసింది. ఊర్వశి రౌతేలా ఈ అలంకరణలో స్పెషల్ గా కనిపిస్తోంది. ధైర్యంగా సాహసోపేతమైన ఫ్యాషన్ ఎంపికల విషయంలో తన గట్ ఫీలింగ్ ని, సామర్థ్యాన్ని ప్రదర్శించింది. పరిపూర్ణమైన మేకప్, యాక్సెసరీల పరంగా శ్రద్ధ, మొత్తం రూపం పరంగా ఫ్యాషన్ ప్రపంచంలో ప్రత్యేకంగా నిలబెట్టాయి.

## సాయి పల్లవి ఆనందం ఆత్రుత...!

ఫిదా చిత్రంతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసిన ముద్దుగుమ్మ సాయి పల్లవి టాలీవుడ్ తో పాటు కోలీవుడ్ ఇతర భాషల్లో కూడా మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. సాయి పల్లవి ఈ మధ్యకాలంలో కాస్త సినిమాల ఎంపిక విషయంలో అశ్రద్ధ చూపిస్తుందంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వచ్చిన మంచి ఆఫర్స్ చేజేతులా వదులుకొని చిన్న చితక సినిమాల్లో నటిస్తోంది అంటూ కొందరు ఈమెని ట్రోల్ చేస్తున్నారు. ఎట్టకేలకు ఈమె మళ్లీ సౌత్ తో పాటు ఇతర భాషల్లో బిజీ అయ్యేందుకు సినిమాలు కమిట్ అయింది. ముందు ముందు మరిన్ని సినిమాలతో సాయి పల్లవి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇక దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న రామాయణం సినిమాలో సీత పాత్రకి సాయి పల్లవి ఎంపిక అయింది. ప్రముఖ దర్శకుడు నితీష్ తివారి దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో రూపొందబోతున్న రామాయణం సినిమా కాస్టింగ్



ఎంపిక జరుగుతుంది. అందులో భాగంగా దర్శకుడు ఇటీవల సాయి పల్లవిని సంప్రదించాడని.. త్వరలోనే కథ చెప్పబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. ఆ ప్రాజెక్టు విషయం సాయి పల్లవి తాజాగా క్లారిటీ ఇచ్చింది. దర్శకుడు నితీష్ తివారి తనకు ఈ ఛాన్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.. సీత పాత్రను ఇప్పటి వరకు ఎంతో మంది గొప్ప హీరోయిన్స్ పోషించారు. వారు కనబరిచిన నటనలో తాను పది శాతం కనబరిచిన కూడా విజయం సాధించినట్లే.

కనుక తాను ఆ 10 శాతం నటనను ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాను అన్నట్లుగా సాయి పల్లవి చెప్పుకొచ్చింది. హీరోయిన్గా సాయి పల్లవి ఇప్పుడు వరకు భిన్నమైన పాత్రలో కనిపించింది అయితే సీత పాత్ర అనేది కచ్చితంగా మనకు ఒక ఛాలెంజింగ్ రోల్.. అంతే కాకుండా ఆమె స్థాయిని చూపించగల సినిమా అవుతుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాయి పల్లవి రామాయణం సినిమాలో ఛాన్స్ రావడం పట్ల చాలా ఆనందంతో కనిపిస్తోంది. అంతే కాకుండా ఏప్పుడప్పుడు సినిమా షూటింగ్ ప్రారంభం అవుతుందా అంటూ ఆత్రుతగా ఎదురు చూస్తోంది. రామాయణం సినిమా రావడానికి మరో రెండు మూడు సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అప్పటి వరకు సాయి పల్లవి ఫ్యాన్స్ కాస్త ఓపిక పట్టాల్సిందే ,




## ప్రపంచకప్‌కి అగౌరవం..విరుచుకుపడ్డ ఊర్వశి





వరల్డ్ కప్ 2023లో టీమిండియా కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై పరాజయం పాలవ్వడాన్ని ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేదు. కొన్ని వరుస పరాజయాలతో కుంటుతూ మూలుగుతూ ఫైనల్ కి వచ్చిన ఆస్ట్రేలియా ప్రపంచకప్ ని ఎగరేసుకుపోవడం స్వయంకృతం అంటూ ఇండియాని దూషించేవారు లేకపోలేదు. ఇదిలా ఉంటే, ప్రపంచకప్ ట్రోఫీని అందుకున్న కంగారూలు ఆ కప్ ని అవమానించడం ఇటీవల హాట్ టాపిక్ గా మారింది. టీమ్ ఆస్ట్రేలియా ICC ప్రపంచ కప్‌ని ఆరోసారి గెలుచుకుంది. అయితే ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ చేసిన మొరటు పని ఈ విజయానికి మచ్చ తెచ్చింది. మ్యాచ్ గెలిచిన వెంటనే, అతడు ట్రోఫీతో పోజులిచ్చిన ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్‌లో కనిపించింది. అతడు వరల్డ్ కప్ ని అవమానించాడు. అతని పాదం ట్రోఫీపై ఉంచాడు. ఆ సన్నివేశంలో అతడు తాగి కనిపించాడు. తాగిన మైకంలో ఏం చేస్తున్నాడో కూడా అతడికి తెలియని పరిస్థితి ఉంది. ఇందుకు సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సదరు క్రికెటర్‌పై తీవ్రమైన ట్రోలింగ్ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది క్రికెట్ అభిమానులు, అతడి అహంకార ధోరణిని, అసహ్యకరమైన ప్రవర్తనను ఖండించారు. ఇప్పుడు కోరస్‌లో అందాల నటి ఊర్వశి రౌతేలా చేరారు. కప్‌ను అగౌరవపరిచిన మార్ష్‌పై ఆమె తీవ్రంగా విరుచుకుపడింది. బ్రో, చవరల్డ్‌కప్ట్రోఫీకి కాస్త గౌరవం చూపించు.. #MitchellMarsh కూల్‌గా కనిపించడం కోసం తన పాదాలను ట్రోఫీపై అగౌరవంగా ఉంచాడు అంటూ ఈ చర్యను ఖండించింది ఊర్వశి. ఊర్వశి ఇంతకుముందు ఇటలీలో ప్రపంచకప్ ని ముద్దాడుతున్న ఫోటోతో, మిచెల్ మార్ష్ అవమానకర చర్యకు సంబంధించిన ఫోటోని జోడించి ఇప్పుడు ఊర్వశి తన సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది

## కన్నప్ప టైటిల్ పోస్టర్.. మంచు విష్ణు స్టన్నింగ్!




మంచు విష్ణు లీడ్ రోల్ లో మోహన్ బాబు నిర్మాణంలో తెరకెక్కిస్తున్న చిత్రం కన్నప్ప. ఇది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చాలా కాలం నుంచి మంచు విష్ణు చెబుతున్నారు. దీనికోసం తన మార్కెట్ కి మించి భారీ బడ్జెట్ ని ఖర్చు పెడుతున్నారు. విజువల్ వండర్ గా ఉండేందుకు ఒక ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. బాలీవుడ్ లో ఎన్నో పౌరాణిక సీరియస్ సినిమాలు చేసిన ముఖేష్ కుమార్ సింగ్ సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీకాళహస్తి నేపథ్యంలో భక్త కన్నప్పగా అందరికి సుపరిచితం అయిన కన్నప్ప జీవిత కథకి ఇది తెరరూపం. ఇప్పటికే కృష్ణంరాజు హీరోగా ఈ సినిమా వచ్చి సూపర్ హిట్ అయ్యింది.

అయితే మరింత అడ్వాన్స్ మోడ్ లో గ్రాఫిక్స్ మాయాజాలంతో కన్నప్ప సినిమాని మంచు విష్ణు లీడ్ రోల్ లో చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అయిపోయింది. అయితే నార్త్ లో మాత్రం ఇవి సర్వసాధారణంగా ఉంటాయి. ఎతిస్ట్ వారియర్ గా ఉన్నవాడు పరమ శివభక్తుడిలా ఎలా పరిణామం చెందాడు. అతను శివభక్తితో శివయ్యని ఎలా మెప్పించాడు అనేది కన్నప్ప మూవీలో చూపించబోతున్నారు. దీనిని బట్టి ఈ సినిమాలో కేవలం డివోషనల్ టచ్ మాత్రమే కాకుండా కన్నప్ప శివభక్తుడిగా మారడానికి ముందు అతని లైఫ్ ఎలా ఉండేది కూడా పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ తో చూపించే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. తాజాగా మంచు మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా కన్నప్ప టైటిల్, కాన్సెప్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. సౌత్ భాషలతో పాటు ఇంగ్లీష్ లో కూడా కన్నప్ప టైటిల్ తో పోస్టర్ రిలీజ్ చేయడం విశేషం. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, ఏవీఏ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో మోహన్ బాబు, డార్లింగ్ ప్రభాస్, మోహన్ లాల్, శివరాజ్ కుమార్ కీలక పాత్రలలో కనిపించబోతున్నారు. పోస్టర్ అయితే చాలా ఎగ్జైటింగ్ గా ఉంది. విష్ణు మంచు తనని తాను గ్రాండ్ గా ఆవిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నారని పోస్టర్ బట్టి అర్ధమవుతోంది.

## హిట్ టాక్ వచ్చినా.. ప్రాఫిట్ లక్కు లేదా?

అజయ్ భూపతి దర్శకత్వంలో పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్ లో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న మూవీ మంగళవారం. భయపెట్టి సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో, గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లేతో అజయ్ భూపతి మంగళవారం సినిమాని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించారు. సినిమాలో చివరి 30 నిమిషాలు ఎపిసోడ్ అయితే నెక్స్ట్ లెవెల్ అనే టాక్ వచ్చింది. వరుసగా రివీల్ అయ్యే ట్విస్టులతో ఆడియన్స్ ని అజయ్ భూపతి థ్రిల్ చేశాడు. ఈ మధ్యకాలంలో ఇన్ని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఒక విరూపాక్ష మాత్రమే వచ్చింది. దీంతో మంగళవారం మూవీ కచ్చితంగా రికార్డు స్థాయి కలెక్షన్స్ కొల్లగొడుతుందని అందరూ భావించారు. కానీ ఊహించని విధంగా ఆశించిన స్థాయిలో సినిమాకి కలెక్షన్స్ రావడం లేదని తెలుస్తుంది. ఇప్పటివరకు ఆరు రోజుల్లో మంగళవారం కలెక్ట్ చేసిన గ్రాస్ మొత్తం 15.12 కోట్లు మాత్రమే. షేర్ పరంగా



చూసుకుంటే 7.96 కోట్లు వచ్చింది. ఈ మూవీ థియేటర్స్ లో బ్రేక్ ఈవెన్ కలెక్షన్స్ రాబట్టాలంటే ఇంకో 5.04 కోట్లు కలెక్ట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇది ఎంతవరకు సాధ్యం అనేది చెప్పలేని పరిస్థితి. ఆరు రోజులు కంప్లీట్ అయిపోవడంతో మెజారిటీ ఆడియన్స్ సినిమాని థియేటర్స్ లో చూసేసారు. చూడని వాళ్ళు ఎవరైనా ఉంటే ఓటీటీలో రిలీజ్ అయిన తర్వాత చూసుకోవచ్చని భావిస్తున్న వాళ్లే. నిజంగా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుని కూడా ఈ సినిమా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్ట లేకపోవడం నిర్మాతలని కలవరపెట్టే అంశం అని చెప్పాలి. హిట్ టాక్ వచ్చిన కూడా ప్రాఫిట్ రాని సినిమాల జాబితాలో మంగళవారం చేరిపోయే అవకాశం కనిపిస్తుంది. మహాసముద్రం లాంటి డిజాస్టర్ తర్వాత అజయ్ భూపతికి మంగళవారం మూవీ కొంత ఉపశమనం కలిగించిందని చెప్పొచ్చు. ఈ మధ్యకాలంలో సస్పెన్స్ త్రిల్లర్ కథలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో అజయ్ భూపతికి మరిన్ని అవకాశాలు మంగళవారం మూవీ తెచ్చి పెడుతుందనే మాట వినిపిస్తోంది. ఆర్ఎక్స్ 100 సినిమా తర్వాత పాయల్ రాజ్ పుత్ కి కూడా మంగళవారం మంచి సంతృప్తిని ఇచ్చిన మూవీగా నిలిచింది. అయితే ఈ సినిమా ఆమె కెరీర్ కు ఏ మేరకు హెల్ప్ అవుతుంది అనేది ఇప్పుడే చెప్పలేని విషయం.

## బీచ్‌లో కాకలు పుట్టిస్తున్న పూజా హెగ్డే

బికినీలు.. స్విమ్ సూట్‌లతో హీటెక్కించడం పూజా హెగ్డేకి కొత్తేమీ కాదు. బుట్ట బొమ్మ అంటూ తెలుగు నాట కీర్తినందుకున్న పూజా అందుకు భిన్నంగా హాటెస్ట్ అవతార్ లతో మతులు చెడగొడుతోంది. గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఒక రేంజు ఉందని నిరూపించిన పూజా ఇటీవల సోషల్ మీడియాల్లో అగ్గి రాజేస్తోంది. ఇప్పుడు తన 33వ పుట్టినరోజు వేళ మాల్దీవుల వెకేషన్ ని ఒక రేంజులో సెలబ్రేట్ చేస్తోంది. ఇటీవల వరుసగా మాల్దీవుల నుంచి పూజా హెగ్డే బోల్డ్ ఫోటోషూట్లు అంతర్జాలాన్ని హీటెక్కిస్తున్నాయి. మరోసారి ఐల్యాండ్ నుంచి నుంచి యూనిక్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. క్షణాల్లో ఈ ఫోటో అందరినీ చుట్టేసింది. ఈసారి పూజా



మరింత స్పైసీ లుక్ తో కట్టి పడేసింది. ఆకుపచ్చ స్విమ్‌సూట్‌లో గుబులు రేపింది. సూర్యుని లేలేత కిరణాలు పూజా అందమైన దేహశిరుల్ని టచ్ చేస్తుండగా, విరబోసిన కురులతో పూజా స్విమ్ సూట్ లో ప్రత్యేకంగా కనిపించింది. ఇది నిజానికి స్లీవ్‌లెస్ మోనోకినీ. పూజ టాన్డ్ స్కిన్.. దానితో పోటీపడుతూ నయగారా వంపులు కుర్రకారు గుండెల్లో గుబులు రేకెత్తిస్తున్నాయి. మునుపటితో పోలిస్తే పూజాలో హాట్ కంటెంట్ పెరిగింది అంటూ దీనిపై నెటిజనులు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. పూజా ఇటీవల టాలీవుడ్ నుంచి దూరమైనా కానీ, బాలీవుడ్ లో వరుస చిత్రాలు చేస్తోంది. ప్రస్తుతం షాహిద్ కపూర్ సరసన ఓ చిత్రం చేస్తోంది.

అధికారికంగా దీనిని ప్రకటించారు. పూజా హెగ్డే బర్త్ డే సందర్భంగా టీమ్ పూజాకు గ్రాండ్ వెల్ కం చెప్పింది.




పాలకుర్తి: తెలంగాణలో యువశక్తి, నారీశక్తిని చూస్తే.. గర్వంగా అనిపిస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పాలకుర్తిలో ఒక కుటుంబం ప్రజలకు ఎంతో సేవ చేస్తే.. మరో కుటుంబం ప్రజల భూములు లాక్కుందని ఆరోపించారు. "తెలంగాణ రాష్ట్రం ప్రజల త్యాగాల వల్ల ఏర్పడింది. త్యాగాల మీద ఏర్పాటైన రాష్ట్రం అభివృద్ధి చెందాలని భావించాం. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అందరి ఆకాంక్షలు నెరవేరాలి. ప్రాణత్యాగం చేసిన అమరుల ఆకాంక్షలు నెరవేరాయో.. లేదో.. ప్రజలు ఆలోచించాలి. యువత సాధించుకున్న ఈ తెలంగాణలో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి? ఈ పదేళ్లలో ప్రభుత్వం ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చింది? నిరుద్యోగంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది. ఈ ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగ పరీక్షల్లో ఎంతో అవినీతి జరిగింది. ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ కావడంతో యువత నిరాశకు గురయ్యారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక యువతి ఆత్మహత్య చేసుకుంటే ఆమె చావు గురించి ఈ ప్రభుత్వం వ్యంగ్యంగా మాట్లాడింది. ఆ యువతి పరీక్షకు దరఖాస్తు చేసుకోలేదని మాట్లాడారు. కాంగ్రెస్ గెలిస్తే.. నిరుద్యోగుల కష్టాలు తొలగిపోతాయి. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ అమలు చేస్తాం. పేపర్ లీకేజీలను అరికడతాం. ఇంటిని నడిపించే గృహిణికి ఎన్నో కష్టాలు ఉంటాయి. అనారోగ్యంతో ఉన్న పిల్లలను ఆసుపత్రికి తీసుకెళ్దామంటే చేతిలో డబ్బు ఉండదు. పిల్లలకు స్కూల్ ఫీజు చెల్లించేందుకు ఒక్కోసారి డబ్బులు ఉండవు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల కష్టాలు తొలగిపోతాయి. ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ. 2,500 వేస్తాం. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం. కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల అన్ని వస్తువుల ధరలు పెరిగాయి. జీఎస్టీ వల్ల నిత్యావసరాల ధరలు పెరిగాయి. వస్తువుల ధరలు తగ్గాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలి. అన్ని వర్గాలకు అన్యాయం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ఎక్స్‌పైరీ డేట్ దగ్గరపడింది" అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.

## ఎన్నికల్లో ప్రజలు ఆగమాగం కావొద్దు.. ఆలోచించి నిర్ణయం తీసుకోండి



ఆదిలాబాద్: ఎన్నికల్లో ప్రజలు ఆగమాగం కావొద్దని, పార్టీల చరిత్ర చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణను మోసం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని, విధిలేని పరిస్థితుల్లోనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. దేశంలో రైతుబంధును అమలులోకి తెచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ రైతు బంధు దుబారా అంటోందని మండిపడ్డారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ చెబుతోందని, మళ్ళీ పైరవీల రాజ్యం కోసం కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. రైతులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కేసీఆర్ అభ్యర్థించారు. సింగరేణి 100 శాతం తెలంగాణదని, కాంగ్రెస్ వాళ్ళకు చేత గాక 49శాతం వాటా కేంద్రానికి అమ్మిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు ఐటీ మాఫీ చేయాలని కోరినా మోదీ చేయడం లేదని కేసీఆర్ అన్నారు. బీజేపీకి ఓటేస్తే మోరీలో వేసినట్టే అని అన్నారు. ఒక నవోదయ, ఒక మెడికల్ కాలేజీ కూడా ఇవ్వని బీజేపీకి ఓటేయొద్దన్నారు. కొందరు కాంగ్రెస్ అభ్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలిపిస్తే బీఆర్ఎస్‌లో చేరుతామని అంటున్నారట.. వారి మాటలను నమ్మొద్దని కేసీఆర్ అన్నారు. దివాకర్ రావును గెలిపిస్తే గోదావరి వరద మంచిర్యాలకు రాకుండా కరకట్ట నిర్మిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.




**కొత్తగా ఇళ్లు కొనుగోలు చేయాలనుకుంటున్న మధ్యతరగతి ప్రజల కోసం త్వరలో కొత్త పథకం తీసుకురాబోతున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. హెచ్ఐసీసీలో క్రెడాయ్ ఆధ్వర్యంలో జరిగిన స్థిరాస్తి శిఖరాగ్ర సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో కొవిడ్, ఎన్నికల వల్ల ఆరున్నరేళ్లు మాత్రమే నికరంగా పరిపాలించామని చెప్పారు.**

## అవినీతి కేసీఆర్‌ను గద్దె దింపాల్సిందే...



నిజామాబాద్: ఇచ్చిన ఒక్క మాట, హామీని కేసీఆర్ నెరవేర్చలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఆర్మూర్ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. టర్మరిక్ బోర్డు ఇచ్చింది బీజేపీ అని చెప్పుకొచ్చారు. నిజామాబాద్ జిల్లాలో బీడీ వర్కర్స్ కోసం ప్రత్యేక హాస్పిటల్, ఉత్తర తెలంగాణ నుంచి వెళ్లిన గల్ఫ్ బాధితుల కోసం ఎన్ఆర్ఐ పాలసీ ఇచ్చామన్నారు. బీజేపీ సర్కార్‌లో హైదరాబాద్ విమోచన దినం జరుపుతామని వెల్లడించారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి కేసీఆర్ మాట తప్పారన్నారు. బీజేపీ బీసీ ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. జీఎస్టీ మార్పులు తీసుకువస్తామని.. ఏడాదిలో నాలుగు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందిస్తామన్నారు. డబ్బులు ఎక్కువగా ఎవరు ఇస్తే కేసీఆర్ మంత్రి వర్గంలో వారే ఉంటారని తెలిపారు. అవినీతి కేసీఆర్‌ను గద్దె దింపాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించి, పేపర్ లికేజి ఘటనపై విచారణ జరిపి జైల్‌కు పంపుతామని స్పష్టం చేశారు. కేసీఆర్ కార్ స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతో సుపరిపాలన సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్‌లో కేవలం మంత్రి పదవి పొందాలంటే ఢిల్లీలో చర్చించాలి అని.. అలాంటి పార్టీ అవసరమా అని అమిత్ షా ప్రశ్నించారు.

## సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ : సీఎం కేసీఆర్

మంచిర్యాల : సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, దివాకర్ రావుకు మద్దతుగా ప్రసంగించారు. సింగరేణి నిజాం కాలంలో 134 ఏండ్ల కింద ప్రారంభమైన కంపెనీ. మీ అందరికీ తెలుసు.

100 శాతం మన రాష్ట్రం కంకపెనీ. ఈ కాంగ్రెస్ దద్దమ్మలు రాజ్యం ఏలినప్పుడు వాళ్ల చేతకాక కేంద్రం వద్ద అప్పులు తెచ్చి, అవి తిరిగి చెల్లించడం చేతకాక 49 శాతం వాటా కేంద్రానికి అప్పగించారు. మొత్తం కాంగ్రెస్ పార్టీ యూనియన్లు, సీపీఐ యూనియన్లు అన్ని యూనియన్లు కూడబలుక్కొని డిపెండెంట్ ఉద్యోగాలకు మంగళం పాడారు. మీ అందరికీ తెలుసు ఆ విషయం. డిపెండెంట్ ఉద్యోగాలు ఊడగొట్టిందేవరు..? ఆ పార్టీ యూనియన్లు ఐటక్, ఇంటక్ అని తిరుగతరు కదా..? వాళ్లే ఊడగొట్టారు. మళ్ల బీఆర్ఎస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత డిపెండెంట్ ఉద్యోగాలు పునరుద్ధరించుకున్నాం. 15 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. ఎవరైనా ఉద్యోగం తీసుకోకపోతే వారికి 25 లక్షల రూపాయాలు ఇస్తున్నాం. సింగరేణి కార్మికులు ఇల్లు కట్టుకుంటే 10 లక్షలు వడ్డీ లేని రుణం ఇస్తున్నాం. ఇలా అనేక సదుపాయాలు చేశాం అని కేసీఆర్ తెలిపారు.




నపోలింగ్ తేదీ దగ్గరపడేలోపు వీలైనన్ని ఎక్కువ చోట్ల ప్రచారం నిర్వహించాలి.. ఒక సభ ముగిసి జనం బయటకు వెళ్లేలోపు ఇంకో సభలో ప్రత్యక్షమవ్వాలి.. ఉన్న కొద్ది సమయంలో వీలైనన్ని ఎక్కువ నియోజకవర్గాలను చుట్టేయాలి.. ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో దాదాపు అంతటా ఇదే పరిస్థితి. అధికార, ప్రతిపక్ష పార్టీ ముఖ్య నేతలతో పాటు మధ్యలో వచ్చే జాతీయ నాయకులతోనూ ప్రచారం హోరెత్తించేందుకు అన్ని పార్టీలూ అనుసరిస్తున్న జపం ఇదీ. ఇలా తక్కువ సమయంలో ఎక్కువ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు అవకాశం ఉన్న ఏకైక సాధనం హెలికాప్టర్. దీంతో వీటికి ఎన్నికల వేళ డిమాండ్ ఏర్పడింది. తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇంకా రాజస్థాన్, తెలంగాణలో పోలింగ్ జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో హెలికాప్టర్‌ను అద్దెకిచ్చే కంపెనీలకు విపరీతమైన డిమాండ్ నెలకొంది. ముంబయికి చెందిన ప్రైవేటు ఛార్టర్ కంపెనీ ఫ్లయింగ్ బర్డ్స్ ఏవియేషన్‌కు నాలుగు హెలికాప్టర్లు, ఆరు జెట్ విమానాలున్నాయి. ఎన్నికల నేపథ్యంలో మరో హెలికాప్టర్లను అద్దెకు తీసుకుంది. గురుగ్రామ్‌కు చెందిన బ్లేడ్ ఇండియాకు సైతం డిమాండ్ నెలకొంది. ఇది జస్ట్ ఆరంభం మాత్రమేనని.. 2024 సార్వత్రిక ఎన్నికలకు అసలైన డిమాండ్ చూడబోతున్నమని ఫ్లయింగ్ బర్డ్స్ సీఈఓ ఆశిష్ కుమార్ అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం వివిధ పార్టీలు ఇప్పటి నుంచే హెలికాప్టర్లు బుక్ చేసుకుంటున్నాయని తెలిపారు.

**గంటకు లక్షల్లోనే..** 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో సగటున 70–100 హెలికాప్టర్లకు డిమాండ్ ఉండేది. కానీ 40 మాత్రమే అందుబాటులో ఉండేవి. ఈ ఏడాది హెలికాప్టర్ల డిమాండ్ 100–130కి పెరిగింది. అయితే కేవలం 50–60 విమానాలు మాత్రమే సమకూర్చగలుతున్నామని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. హెలికాప్టర్ల సంఖ్య తక్కువగా ఉండడం, డిమాండ్ ఎక్కువగా ఉండడంతో హెలికాప్టర్ల అద్దె ధరలు సైతం పెరిగాయి. 2019 ఎన్నికల సమయంలో ఒక్కో హెలికాప్టర్‌కు గంటకు అద్దె రూ. 55 వేలు నుంచి రూ. 1.30 లక్షల వరకు ఛార్జీ చేసేవారు. ఇప్పుడది మూణ్నాలుగు రెట్లు పెరిగింది. హెలికాప్టర్ రకాన్ని బట్టి గంటకు రూ. 2 లక్షల నుంచి రూ. 3.50 లక్షల వరకు పార్టీలు చెల్లిస్తున్నాయి. ఎయిర్‌పోర్ట్ ఛార్జీలు, ఎయిర్‌పోర్ట్ హ్యాండ్లింగ్ ఛార్జీలు, ఫ్యూయల్ ట్రాన్స్‌పోర్టేషన్, సిబ్బంది బస, ఆహారం వంటివి దీనికి అదనం. అంతే కాదు భద్రత దృష్ట్యా.. ట్విన్ ఇంజిన్ కలిగిన హెలికాప్టర్లకే నాయకులు ప్రాధాన్యం ఇస్తున్నాయని ఆయా లీజింగ్ సంస్థలు చెబుతున్నాయి. దేశంలో ప్రస్తుతం 155 హెలికాప్టర్లు ఉండగా.. ప్రభుత్వరంగ సంస్థ పవన్ హాన్స్ వద్దే దాదాపు మూడో వంతు ఉన్నాయి. 36 హెలికాప్టర్లు ప్రముఖ కంపెనీల వద్ద ఉన్నాయి.

మిగిలిన హెలికాప్టర్లను ఆయా కంపెనీలు లీజుకిస్తున్నాయి. ఇప్పుడే డిమాండ్ ఇలా ఉంటే.. సార్వత్రిక ఎన్నికల నాటికి ఈ పోటీ మరింత తీవ్రం కానుంది. దీంతో ఆయా కంపెనీలు హెలికాప్టర్ల సంఖ్యను పెంచుకోవాలని చూస్తున్నాయి. 2024 ఎన్నికల నాటికి బ్లేడ్ ఇండియా కనీసం 5 కొత్త హెలికాప్టర్లను అందుబాటులోకి తీసుకురావాలనుకుంటోంది. మారుమూల ప్రాంతాలకూ సులువుగా వెళ్లేందుకు అవకాశం ఉన్న ఏకైక రవాణా సాధనం కావడంతో హెలికాప్టర్లకు ఈ స్థాయిలో డిమాండ్ నెలకొనడానికి కారణమని ప్రైవేట్ ఛార్టర్ కంపెనీ జెట్ సెట్ గో పేర్కొంది.




## బర్రెలక్కకు భద్రత కల్పించండి.. హైకోర్టు ఆదేశం

కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీషకు భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. తనకు భద్రత కావాలంటూ బర్రెలక్క హైకోర్టును ఆశ్రయించగా.. ఈరోజు (శుక్రవారం) మధ్యాహ్నం విచారణ చేస్తామని కోర్టు తెలిపింది.

విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం ఎన్నికలు పూర్తయ్యే వరకు బర్రెలక్కకు భద్రత కల్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. బర్రెలక్క నిర్వహించే పబ్లిక్ మీటింగ్‌లకు భద్రత కల్పించాలని పేర్కొంది. ఈ సందర్భంగా ఈసీకి, పోలీసులకు కోర్టు పలు సూచనలు చేసింది. గుర్తింపు ఉన్న పార్టీలకే భద్రత ఇస్తే సరిపోదని... థ్రెట్ ఉందని అభ్యర్థించే అభ్యర్థులకు సెక్యూరిటీ కల్పించాలని సూచించింది. అభ్యర్థుల భద్రత బాధ్యత ఎన్నికల కమిషన్ దే అని స్పష్టం చేసింది. పోలీసులు కేవలం కార్లు చెక్ చేస్తాం అంటే కుదరదని పేర్కొంది.

బర్రెలక్కకు ఒక గన్‌మెన్‌తో భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశించింది. అయితే బర్రెలక్కకు 2о2 భద్రత కేటాయించాలని పిటిషనర్ కోరిన విషయం తెలిసిందే. కానీ హైకోర్టు బర్రెలక్కకు ఒక గన్‌మెన్‌తో భద్రత కల్పించాలని ఆదేశించింది.

## తెలంగాణలో అధికారంలోకి రాగానే వారిని జైలుకు పంపిస్తాం: రాజ్‌నాథ్‌సింగ్




కీసర: తెలంగాణలో భాజపా అప్రభుత్వం అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లిలో భాజపా నిర్వహించిన విజయ సంకల్ప సభకు రాజ్‌నాథ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " ఈసారి తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని నెలకొల్పుతాం. పదేళ్లలో సీఎం కేసీఆర్ ప్రజలకు అనేక హామీలిచ్చి.. ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. 27 ఏళ్లుగా గుజరాత్‌ను దేశంలోనే ఒక మోడల్‌గా అభివృద్ధి చేశాం. తెలంగాణలో ఎందుకు అభివృద్ధి చేయలేదని కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా? భారాస ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయింది. భాజపా అధికారంలోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. వాజ్‌పేయీ నుంచి మోదీ వరకు భాజపా ప్రభుత్వాలు, నాయకులపై ఒక్క అవినీతి మచ్చ లేదు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన భారాస ప్రభుత్వం.. మోసం చేసి పేపర్ లీకేజీలు చేసింది. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ఏ ఒక్క దళితుడికి ఇవ్వలేదు" అని రాజ్‌నాథ్‌సింగ్ విమర్శించారు. మేడ్చల్ భాజపా అభ్యర్థి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు సభకు హాజరయ్యారు.

## కవిత అరెస్ట్ అవ్వకుండా కేసీఆర్ అమిత్ షా కాళ్లు పట్టుకున్నారు

భద్రాద్రి కొత్తగూడెం: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కాంలో అరెస్ట్ అవ్వకుండా సీఎం కేసీఆర్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాళ్లు పట్టుకున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.." బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు డైపర్ లేనిదే బయటకు రాలేడు. వనమా కొడుకు రాఘవ విలాస జీవితం కోసం జైలుకు వెళ్లారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటారు. ఇండిపెండెంట్ జలగం వెంకటరావు బీ.ఫాం డబ్బులు పెట్టి కొన్నారు. ఎన్నికల గుర్తు సింహం ను డబ్బులు పెట్టి కొన్నారు. అన్ని నియోజకవర్గాలల్లోనూ సీపీఐ శ్రేణులు కాంగ్రెస్ పార్టీకు మద్దతుగా ఉన్నారు" అని నారాయణ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రచారంలో ఊహించని పరిణామం.. తీవ్ర భావోద్వేగానికి గురైన నారీమణులు




రుద్రంగి: ఆది శ్రీనివాస్ నాలుగుసార్లు వేములవాడ నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేశారు! నాలుగుసార్లూ ఓడిపోయారు! ఇప్పుడు ఐదోసారి అదే నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగారు! ప్రచారానికి సొంత గ్రామం రుద్రంగిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులు "ఒక్కసారి శీనన్న ముఖం చూడండి. నాలుగుసార్లు ఓడినా మన వెంటే ఉన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా అండగా నిలిచారు. అధికారంలో లేకున్నా మన బతుకుల్లో వెలుగులు చూస్తూ ఆయన జీవితాన్ని మరిచిపోయారు. ఈసారైనా చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుందాం.

ఇక్కడున్న తల్లులు, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు పాదాభివందనం చేస్తున్నాం. అందరినీ అర్థిస్తున్నాం. చేతులెత్తి మొక్కుతున్నాం" అంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దీంతో, రోడ్ షోకు హాజరైన మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. వారిని చూసిన అభ్యర్థి ఆది శ్రీనివాస్ కూడా భావోద్వేగానికి గురయ్యారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com